


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 347 | కర్నూలు | శనివారం జనవరి 17 2026 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# తిరుపతి కేంద్రంగా అతిపెద్ద రీసెర్చ్ సెంటర్

**రీసెర్చ్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ పేరుతో అభివృద్ధి**
**క్యాంపు కార్యాలయంలో అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష**



అమరావతి,జనవరి16(శ్రీచక్ర) : తిరుపతి కేంద్రంగా అతిపెద్ద రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఏపీ ఫ్యూచరిస్టిక్ ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ పేరుతో ఈ కేంద్రం ఏర్పాటుకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఏరో స్పేస్-డిఫెన్స్, ఐటీ-డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సలహదారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ భేటీలో డ్రోన్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.యువతరం భవిష్యత్తును తీర్చిదిద్దేలా, వారికి అన్ని విధాలా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ మేరకు భవిష్యత్తులో ఏయే రంగాల్లో అవకాశాలు ఉంటాయో గుర్తించడంతో పాటు.. ఆయా రంగాల్లో వారిలో నైపుణ్యాన్ని పెంచడంపై ఇప్పటి నుంచే దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని సీఎం తెలిపారు. వివిధ రంగాల్లో కంపెనీలు కూడా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయన్నారు. ఏరో స్పేస్, డిఫెన్స్, స్పేస్ టెక్నాలజీ, ఏఐ-సైబర్ సెక్యూరిటీ, సెమీ కండక్టర్ల డివైజెస్-సెన్సర్లు, క్వాంటమ్ టెక్నాలజీ, హెల్త్ కేర్, బయో టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, రూరల్ ఏరియా టెక్నాలజీ వంటి రంగాలు భవిష్యత్తులో కీలకం కానున్నట్టు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అందుకు అనుగుణంగా పాలసీలు రూపొందిస్తోందని వివరించారు. ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టే కంపెనీలను ప్రోత్సహిస్తోందని సీఎం తెలిపారు. దేశంలో తొలిసారిగా గ్రీన్ ఎనర్జీ రంగంలో.. గ్రీన్ అమోనియా ప్లాంట్ కాకినాడలో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ తరహాలో కొత్త ఆవిష్కరణలకు.. వివిధ స్టార్టప్ కంపెనీలకు రాష్ట్రం వేదికగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు భవిష్యత్తులో డిమాండ్ ఉన్న రంగాలకు పెద్దపీట వేయడమే కాకుండా.. స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. వీటికి రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి అతి పెద్ద రీసెర్చ్ కేంద్రం అవసరమన్న సీఎం.. తిరుపతిలో ఏర్పాటు చేసే ఏపీ-ఫస్ట్ వ్యవస్థ ఆ అవసరాలను తీర్చేలా ఉండాలన్నారు. రాష్ట్రంలోని యువతకు సహకరించేలా పూర్తి స్థాయిలో పనిచేయాలని ఆదేశించారు. తిరుపతిలోని ఐఐటీ-ఐఐఎస్ఈఆర్ రెండు ప్రముఖ జాతీయ విద్యా సంస్థల కాంబినేషన్లో ఏపీ ఫస్ట్ ఏర్పాటు కానుందన్న చంద్రబాబు.. దీన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దాలని స్పష్టంచేశారు. ఏపీ ఫస్ట్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వంతోనూ సంప్రదింపులు జరపాలని సూచించారు.

## కాకినాడలో పది బిలియన్ డాలర్ల పెట్టుబడి

**ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన మంత్రి లోకేశ్**



అమరావతి,జనవరి16(శ్రీచక్ర) : ఏపీలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ఏఎం గ్రీన్ సంస్థ ముందుకొచ్చిందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పెట్టుబడుల వివరాలు వెల్లడిస్తూ 'ఎక్స్'లో పోస్టు చేశారు. కాకినాడలో ఏఎం గ్రీన్ కంపెనీ.. 10 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఏడాదికి 1.5 మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయడంతోపాటు జర్మనీ, సింగపూర్, జపాన్‌కు ఎగుమతి చేయనున్నట్లు చెప్పారు. ఈ ప్లాంట్ ఏర్పాటుతో 8వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. దేశం నుంచి తొలిసారి గ్రీన్ అమ్మోనియా ఎగుమతికి సన్నాహాలు జరుగుతున్నాయని.. 2030 నాటికి ఏఎం గ్రీన్ కంపెనీ ఉత్పత్తి ప్రారంభిస్తుందని తెలిపారు.

## 20న బీజేపీ జాతీయ అధ్యక్షుడి ప్రకటన..


**నితిన్ నబీన్ ఎన్నికకు మార్గం సుగమం**


న్యూఢిల్లీ: (శ్రీచక్ర) పార్టీ కొత్త జాతీయ అధ్యక్షుడిని ఈనెల 20న ప్రకటించనున్నట్టు భారతీయ జనతా పార్టీ (ఃఏఖ) శుక్రవారంనాడు ప్రకటించింది. ఇందుకోసం షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. ఆ ప్రకారం జనవరి 19వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల మధ్య నామినేష్ల దాఖలు ఉంటుందని బీజేపీ జాతీయ రిటర్నింగ్ అధికారి కె.లక్ష్మణ్ తెలిపారు. అదేరోజు సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల లోపు నామినేషన్ల ఉపసంహరణకు గడువు నిర్ణయించారు. నామినేషన్ల స్క్రూటినీ కూడా మధ్యాహ్నం 4 నుంచి 5 గంటల మధ్య జరుగుతుంది.పోలింగ్ అనివార్యమైతే జనవరి 20న ఎన్నికలు నిర్వహించి కొత్త అధ్యక్షుడి ఎన్నికను ప్రకటిస్తామని లక్ష్మణ్ తెలిపారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించనున్నారు.పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నితిన్ నబీన్ ఏకగ్రీవంగా పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యే అవకాశాలున్నాయి. నబీన్ అభ్యర్థిత్వాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షా తదితర అగ్రనేతలు బలపరుస్తున్నారు. మొత్తం 5,708 ఓటర్లు (సభ్యులు) బీజేపీ అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ 5 రాష్ట్రాల నుంచి కనీసం 5 సెట్లు సమర్పించాల్సి ఉంటుంది. ఒక్కో సెట్‌లోనూ 20 మంది ప్రపోజర్లు ఉంటారు. నామినేషన్ల ప్రక్రియకు మోదీ, అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా హాజరుకానున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సైతం పాల్గొంటారు. 30 రాష్ట్రల్లో ఇప్పటికీ బీజేపీ సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యారు.



## స్వర్ణచంద్రగిరి కి ప్రణాళికలు

**నారావారి పల్లె తరహాలో సుస్థిరాభివృద్ధి**
**అధికారులకు సూచించిన సీఎం చంద్రబాబు**





తిరుపతి,జనవరి16(శ్రీచక్ర) : తిరుపతి జిల్లాలోని చంద్రగిరి మండలాన్ని అభివృద్ధి నమూనాగా తీర్చిదిద్దేందుకు స్వర్ణ చంద్రగిరి ప్రణాళికని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం నారావారిపల్లెలో ప్రకటించారు. స్వర్ణనారావారిపల్లె తరహాలో స్వర్ణ చంద్రగిరికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. స్వర్ణకుప్పం, నారావారిపల్లె తరహాలోనే సుస్థిరాభివృద్ధి లక్ష్యంగా స్వర్ణ చంద్రగిరి మండలాన్ని తీర్చిదిద్దుతామని చెప్పారు. ఇందుకు వీలుగా ప్రణాళికలను అమలు చేయాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. చంద్రగిరి మండలంలో ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా ఈ అభివృద్ధి ప్రణాళికలను అమలు చేయనున్నట్లు సీఎం తెలిపారు. గత ఏడాది సంక్రాంతికి కందులవారిపల్లి, చిన్న రామాపురం, ఎ రంగంపేట గ్రామాలను కలిపి స్వర్ణ నారావారిపల్లె కార్యక్రమానికి ఎంపిక చేసిన విషయం విదితమే. ఈ ప్రాజెక్టు ద్వారా ఒక్క ఏడాదిలోనే అద్భుతమైన ఫలితాలు వచ్చాయి. ఏడాది కాలంలోనే అన్ని ఇళ్లకూ నూటికి నూరు శాతం సౌర ప్యానెళ్లను అమర్చడం ద్వారా ఇంధన స్వయం సమృద్ధిని సాధించింది. తద్వారా ప్రతి ఇంటికీ ఉచితంగానే విద్యుత్ వెలుగులు వచ్చాయి. శాస్త్రీయ పద్ధతుల్లో పాడి పరిశ్రమను ప్రోత్సహించడం, ప్రకృతి సేద్యం విస్తరణ తదితర ప్రణాళికల ద్వారా వారి తలసరి ఆదాయం 20 శాతం మేర పెరిగింది. మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేలా ప్రత్యేక స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ కార్యక్రమాలను కూడా సమర్థవంతంగా అమలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో ప్రతి లబ్దిదారుడికి చేరేలా చేయటంతో పాటు మౌలిక సదుపాయాల కల్పించారు. ఇప్పుడు ఇదే స్ఫూర్తితో చంద్రగిరి మండలం అంతటా ఈ ప్రాజెక్టును విస్తరించాలని నిర్ణయించారు. ఏడాది లోపు నిర్దేశిరచుకున్న ఫలితాలు సాధించాలని ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు.

## 17, 18 తేదీల్లో బెంగాల్‌లో మోదీ పర్యటన

కోల్‌కతా: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 17,18 తేదీల్లో పశ్చిమబెంగాల్(చివబబి ఃవనిణజీశ్రీ)లో పర్యటించనున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు రాజకీయ ర్యాలీల్లోనూ పాల్గొంటారు. ఎన్నికల జాబితా ఎస్ఐఆర్ ప్రక్రియ, టీఎంసీ రాజకీయ కన్సెల్టెన్సీ ఐ-ప్యాక్ పై ఇటీవల జరిగిన ఈడీ దాడులతో బెంగాల్‌లో రాజకీయ వాతావరణం వేడెక్కిన నేపథ్యంలో మోదీ పర్యటన ప్రాధాన్యం సంతరించుకోనుంది.షెడ్యూల్ ప్రకారం..



మైనారిటీల ఆధిపత్యం ఉన్న మాల్డాలో ఈనెల 17న జరిగే బహిరంగ ర్యాలీలో మోదీ పాల్గొంటారు. సింగూర్‌లో జరిగే మరో ర్యాలీకి కూడా హాజరవుతారు. శనివారం సాయంత్రం మాల్డాకు ప్రధాని చేరుకుంటారని, తొలుత ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని ఆ తర్వాత సమీప గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసే పబ్లిక్ ర్యాలీలో పాల్గొంటారని బీజేపీ రాష్ట్ర నేత ఒకరు తెలిపారు. ఆదివారం నాడు మరలా బెంగాల్ వచ్చి హుగ్లీలోని సింగూర్‌లో ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని, ఆ వెంటనే పబ్లిక్ ర్యాలీకి హాజరవుతారని చెప్పారు. ఆ రాత్రి కోల్‌కతాలోనే బస చేస్తారా అనేది మాత్రం వెల్లడించలేదు.పీఐబీ ప్రకటన ప్రకారం.. ప్రధాని జనవరి 17వ తేదీ మధ్యాహ్నం 12:45 గంటలకు మాల్డా చేరుకుంటారు. హౌరా-గౌహతి మధ్య నడిచే తొలి వందేభారత్ స్లీపర్ ట్రైన్‌ను పచ్చజెండా ఊపి ప్రారంభిస్తారు. ఆదివారం నాడు హుగ్లీ జిల్లాలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభం, శంకుస్థాపనలు చేస్తారు.
ఎస్ఐఆర్ పేరుతో సాధారణ పౌరులను బీజేపీ, ఎన్నికల కమిషన్ వేధిస్తోందని.. దీనికి బ్యాలెట్ బాక్స్ వద్దే ప్రజలు గట్టి గుణపాఠం చెప్పాలని అధికార టీఎంసీ కొద్దిరోజులుగా విమర్శలు గుప్పిస్తోంది. అయితే.. ఈ వాదనలను బీజేపీ తోసిపుచ్చుతోంది. అక్రమ వలసదారులు, రోహింగ్యాలను ఓటర్ల జాబితా నుంచి తొలగించేందుకు ఎస్ఐఆర్ తప్పనిసరని, గణనీయంగా తమ ఓటు బ్యాంకు కోల్పోతోందనే అక్కసుతోనే టీఎంసీ తప్పుడు ఆరోపణలను చేస్తోందని చెబుతోంది.

# గిరిజనులతో కలసి ఆడిపాడిన హోంమంత్రి అరుణ

**కుటుంబ సభ్యుతలతో కలసి గ్రామం సందర్శన**
**వారి యోగక్షేములు తెలుసుకుని కలసి భోజనం**
**మంత్రి రాకతో ఆనందం వ్యక్తం చేసిన గ్రామస్థులు**



అనకాపల్లి,జనవరి16(శ్రీచక్ర) : గిరిజన గ్రామంలో కుటుంబ సభ్యులతో కలసి పర్యటించిన మంత్రి అనిత అక్కడి వరితో కలసి ఆడిపాడారు. వారితో కలసి భోజనం చేసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కోటవురట్ల మండలం గొట్టివాడ శివారులో ఉన్న మారుమూల గిరిజన గ్రామం అణుకులో హోంమంత్రి వంగలపూడి అనిత శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి గిరిజనులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. కుటుంబ సమేతంగా విచ్చేసిన మంత్రి.. గిరిజనులతో కలిసి సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. కనుమ పండగ సందర్భంగా గిరిపుత్రులతో ఎంతో సంతోషంగా గడిపారు. గ్రామస్థులు మంత్రి అనితను 'అనితమ్మ.. మా గుండె' అంటూ కొనియాడారు. 'అనితమ్మ రావడం మాకు పెద్ద పండుగ' అని ఆనందం వ్యక్తం చేశారు. గతంలో రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఎన్నో ప్రాణాలు కోల్పోయినట్లు గిరిజనులు గుర్తుచేశారు. ఇప్పుడు రోడ్డు మంజూరు చేయించినందుకు మంత్రి అనితకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలోని పరదేశమ్మ తల్లి ఆలయాన్ని మంత్రి అనిత దర్శించుకున్నారు. గిరిజనులతో ముఖాముఖి సంభాషణ జరిపి, వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. అక్కడి ప్రజలను పేరుపేరునా పలకరించి వారి యోగక్షేమాలు అడిగారు. చిన్నారులతో ఆడుకుని.. వారికి పుస్తకాలు, గిరిజనులకు సంక్రాంతి కానుకలు అందజేశారు. గిరిజనులకు స్వయంగా భోజనాలు వడ్డించి, తన కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. మంత్రి కుమారుడు నిఖిల్.. అణుకు యువకులకు క్రికెట్ కిట్లు, స్పోర్ట్స్ టీషర్టులు అందజేశారు. మంత్రి అనిత, కుమారుడు నిఖిల్‌తో పాటు కుటుంబ సభ్యులు ఆ గ్రామ యువకులతో కలిసి వాలీబాల్ ఆడారు. అనంతరం.. చిన్నారుల డ్యాన్స్‌ను అభినందించారు. గిరిజనులు పండించిన కూరగాయలు, పంటలను మంత్రికి అణుకు ప్రజలు బహూకరించారు. గ్రామస్థులతో మాట్లాడిన మంత్రి అనిత మాట్లాడుతూ.. 'మీతో ప్రశాంతంగా పండుగ చేసుకోవాలని ఇక్కడకు వచ్చాను. మీ అందరితో కలిసి పండుగ చేసుకోవడం నా పూర్వజన్మ సుకృతం. నా పిల్లలను కూడా తీసుకువచ్చాను. మీ గ్రామానికి ఏమి కావాలో అన్నీ చేస్తాను. రూ. 2.50 కోట్లతో రోడ్డు మంజూరైంది. సంబంధిత ఆర్డర్ కాపీతోనే వచ్చాను. మీరంతా సంతోషంగా ఉండాలి. పిల్లలు చక్కగా చదువుకోవాలి. మంచి ఉద్యోగాలు చేయాలి' అని హోంమంత్రి చెప్పారు. 2014 నుంచి 2019 వరకు ఈ గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఇప్పుడు రేషన్ డిపో ఏర్పాటు చేస్తున్నామని అనిత అన్నారు. త్వరలో సెల్ టవర్ స్థాపన చేస్తామని తెలిపారు.

## ముగిసిన మకరజ్యోతి ఉత్సవాలు

**స్పీకర్ అయ్యన్న పాత్రుడికి ఎన్టీఆర్ జీవన సాఫల్య పురస్కారం**

అనకాపల్లి,జనవరి16((శ్రీచక్ర) అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలోని అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో మకరజ్యోతి ఉత్సవాలు ముగిశాయి. స్థానిక ఐదు రోడ్ల కూడలి నుంచి కృష్ణ బజార్, వేంకటేశ్వర స్వామి ఆలయం మీదుగా రథోత్సవం సాగింది. ఈసందర్భంగా వేంకటేశ్వర స్వామి ఆలయంలో శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు సతీసమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సినీ సంగీత దర్శకుడు కోటి, అనకాపల్లి ఎంపీ రమేష్ హాజరయ్యారు.ఆ తర్వాత ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో అయ్యన్నపాత్రుడుకి ఆంధ్ర సారస్వత పరిషత్తు.. ఎన్టీఆర్ జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించింది. పరిషత్తు అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ మూడో తెలుగు మహాసభల తీర్మానాల ప్రతులను అయ్యన్నపాత్రుడుకి అందజేశారు. సంగీత పలువురు స్థానిక ఐఏఎస్, ఐపీఎస్‌లు, యూపీ అడిషనల్ డీఐజీ కిల్లాడ సత్యనారాయణ, సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ భరద్వాజ్, పరిషత్తు సభ్యులతోపాటు పలువురు పాల్గొన్నారు.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY

శనివారం జనవరి 17 2026

# సంపాదకీయం

## యుద్ధానికి దారి తీస్తున్న సంక్షోభం

ఇరాన్ నిరసనల సంక్షోభం యుద్ధానికి దారితీస్తోంది.అమెరికా సైనికులు ఇరాన్ దిశగా కదులుతున్నాయి. ఇరాన్ ప్రతీకార చర్యలు ప్రకటించింది. నిరసనల్లో హింసకు దిగిన ఇరాన్‌పై ట్రంప్ గట్టి సూచనలు జారీ చేశారు. ఇప్పుడు అది సైనిక చర్యలుగా మారనుంది. పశ్చిమాసియా స్థావరాల నుంచి భారీ ఎయిర్‌ఫోర్స్ ఇరాన్ లక్ష్యంగా ఉంది.యూఎస్ బేసుల నుంచి యుద్ధ విమానాలు, డ్రోన్లు, ఇంధన ట్యాంకర్లు ఇరాన్ వైపు బయలుదేరాయి. ఇది దాడి సిద్ధతలకు స్పష్టమైన సంకేతం. ప్రాంతీయ ఉద్రిక్తత మరింత పెరిగింది.అమెరికా చర్యలకు ఇరాన్ తిరుగుబాటు పన్నుతుంది. దాడి వస్తే తిరిగి ఒడ్డుబాటు చేస్తామని హెచ్చరించింది. ఇది ఉభయకాలీన యుద్ధ ఆకర్షణలకు దారి తీసే అవకాశం.ఈ పరిణామాలు మధ్యప్రాచ్యంలో పెద్ద సంఘర్షణకు దారితీయవచ్చు. ఇరాన్‌లో నెలకొన్న ఆర్థిక సంక్షోభంతో 20 రోజులుగా దేశ ప్రజలు నిరసనలతో హోరెత్తిస్తున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్నారు. వీటికి అమెరికా మద్దతు తెలుపుతోంది. మరోవైపు నిరసనలను ఇరాన్ అణచివేస్తోంది. ఇప్పటికే 2 వేల మందికిపైగా మరణించారు. ఈ క్రమంలో అమెరికా ఇరాన్‌పై దాడికి సిద్ధమవుతోంది. అయితే దాడి తీవ్రతపై ఇంకా స్పష్టత లేదు. ఖతార్‌లోని అల్?ఉదెయిద్ వైమానిక బేస్‌తో పాటు పలు ప్రాంతీయ స్థావరాల నుంచి సిబ్బందిని ఆపాద్ చేస్తోంది అమెరికా. ఇరాన్ రక్షణ చర్యలు చేపట్టింది. భారత్,బ్రిటన్ తమ దేశ పౌరులను వెనక్కి రావాలని సూచించాయి.ఆందోళనల సమయంలో మృతుల సంఖ్య 2,571కి చేరింది. ప్రజలు భయంతో రాత్రులు గడుపుతున్నారు. భద్రతా సిబ్బందిలోని సుమారు 100 మందికి సామూహిక అంత్యక్రియలు జరిగాయి. నిరసనకారులపై ఇరాన్ చర్యలు తప్పుబట్టి ట్రంప్ మానవత్వం చూపాలని కోరారు. లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. జాతీయ భద్రతా సమావేశాల్లో ఇరాన్ వ్యూహాలు చర్చించారు.ఇరాన్ జ్యుడీషియరీ ప్రధాని ఘోలామ్ హుసేన్ మొహ్సెనీ?ఎజీ, ఆందోళనకారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలస్యం వల్ల ప్రభావం తగ్గుతుందని అన్నారు. మరణశిక్షలు విధించేందుకు సిద్ధమవుతోంది టెహ్రాన్. మరోవైపు ఇంటర్నెట్ బ్లాక్ చేసిన ఇరాన్‌లో ఎలాన్ మస్క్ స్టార్‌లింక్ ఉచిత సేవలు అందిస్తోంది. ఉపగ్రహాల ద్వారా పౌరులు బయటి ప్రపంచంతో కనెక్ట్ అవుతున్నారు.పరిస్థితులు తీవ్రతరం కావడంతో భారత్ తన పౌరులకు ఇరాన్ వదిలి వెళ్లాలని సూచించింది. కొత్తగా ప్రయాణాలు మానుకోవాలని హెచ్చరించింది. అక్కడ 10 వేల మందికిపైగా భారతీయులు ఉన్నారు.అమెరికా మిత్రరాజ్యాలు అలర్ట్‌లో ఉన్నాయి. ఇరాన్ ఆర్థిక, సైనిక ఒత్తిడులు పెరిగ్తున్నాయి. అంతర్జాతీయ మధ్యవర్తిత్వం అవసరమవుతుంది. అమెరికాతో ఏడాదిగా సన్నిహితంగా కొనసాగుతున్న పాకిస్తాన్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్ ఇప్పుడు ఇరుకున పడుతున్నారు. ఇటీవలే హమాస్‌ను అంతం చేయడానికి పాలస్తీనాలో యూఏఈ సైన్యంతో కలిసి పాల్గొనాలని డొనాల్డ ట్రంప్ పాకిస్తాన్ పీల్డ్ మార్షల్‌ను ఆదేశించారు. పాకిస్తాన్ ప్రజలకు పాలస్తీనాతో సత్సంబంధాలు సానుభూతి ఉన్నాయి. ఇలాంటి తరుణంలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా, హమాస్‌కు వ్యతిరేకంగా రంగంలోకి దిగడం పాకిస్తాన్ సైన్యానికి సవాల్‌గా మారింది. దీనిపై తర్జనభర్జన పడుతున్న తరుణంలో పాకిస్తాన్‌కు ట్రంప్ నుంచి మళ్లీ కీలక ఆదేశాలు అందాయి. ఇరాన్‌పై యుద్ధానికి సిద్ధమవుతున్న తరుణంలో పాకిస్తాన్‌కు చెందిన 30 వేల మంది సైనికులను ఇరాన్ సరిహద్దులో మోహరించాలని నిర్ణయించినట్లు సమాచారం.పాకిస్తాన్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్‌కు అమెరికా అధికారుల నుంచి ఫోన్ కాల్ వచ్చిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇరాన్‌లో అమెరికా?ఇజ్రాయిల్ కూటమి ఏదైనా భూ ఆపరేషన్‌లకు మద్దతుగా ఈ చర్య ఉండవచ్చని వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల మధ్యప్రాచ్యలో ఇజ్రాయిల్?ఇరాన్ మధ్య ఘర్షణలు తీవ్రమైన స్థితిలో ఉన్నాయి, ఇది ప్రాంతీయ భద్రతకు సవాలుగా మారింది.ఈ పరిణామాలు భారతదేశానికి కూడా ప్రభావం చూపవచ్చు. పాకిస్తాన్ ఇరాన్ సరిహద్దులో శ్రద్ధ పెంచడం వల్ల భారత్?పాకిస్తాన్ సరిహద్దులపై ఒత్తిడి తగ్గవచ్చు. అయితే, అమెరికా ప్రభావంతో పాకిస్తాన్ మధ్యప్రాచ్య విషయాల్లో ఎక్కువగా జోక్యం చేసుకుంటే, దక్షిణాసియాలో బలాబలాలు మారుతాయి. భారత్ తన రక్షణ వ్యూహాలను మళ్లీ పరిశీలించాల్సి వస్తుందిఅమెరికా?ఇజ్రాయిల్ కోఆర్డినేషన్ పెరిగితే, ఇరాన్‌పై భూ దాడుల అవకాశం ఉంది. పాకిస్తాన్ ఈ సందర్భంలో తన సరిహద్దులను రక్షించుకోవడమే కాకుండా, మిత్రరాజ్యాలకు సహాయం చేయవచ్చు. ఇది చైనా, రష్యా వంటి ఇరాన్ మిత్రులతో ఉద్రిక్తతలను పెంచవచ్చు. ప్రపంచ శాంతి కోసం ఐక్యరాష్ట్ర సమితి జోక్యం అవసరం.ఇరాన్‌పై యుద్ధం మొదలైతే చమురు ధరలు పెరగవచ్చు, ఇది భారత్‌లో ఇన్‌ఫ్లేషన్‌కు కారణమవుతుంది. పాకిస్తాన్?అమెరికా బంధాలు బలపడతాయి, ఇరాన్‌తో ఉద్రిక్తతలు పెరుగుతాయి. బాలూచిస్తాన్ వంటి ప్రాంతాల్లో తిరుగుబాట్లు పెరిగే అవకాశం ఉంటుంది. ఆపరేషన్ సిందూర్ 2.0 ప్రారంభించేందుకు అనువైన సమయం.ఈ చర్యలు మధ్యప్రాచ్య యుద్ధానికి దారితీయవచ్చనే ఆందోళనలు పెరుగుతున్నాయి. పాకిస్తాన్ ఈ నిర్ణయం తీసుకునేలా అమెరికా ఒత్తిడి చేసిందా అనేది ఇంకా స్పష్టంగా లేదు.

## అంగరంగ వైభవంగా ముగ్గులు పోటీలు



కోట : జనవరి 16 (శ్రీ చక్ర): తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కోట పట్టణం శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీలో సంక్రాంతి సంబరాలు సందర్భంగా ముగ్గులు పోటీలకు ముఖ్యఅతిథిగా వెంకన్నపాలెం సర్పంచ్ కోకర్ల మధు యాదవ్ విచ్చేశారు. అదేవిధంగా ముగ్గుల పోటీ కార్యక్రమంలో కాలనీవాసులు అందరూ పాల్గొన్నారు.గెలిచిన వారికి మొదటి బహుమతి 5 వేల రూపాయలు ,రెండవ బహుమతి 3 వేల రూపాయలు,మూడవ బహుమతి 2 వేల రూపాయలు అందజేశారు.పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. న్యాయ నిర్ణీతలుగా గూడూరు ఉమా లావణ్య,దాసరి సునీత,పైడి చెంగమ్మ లను న్యాయ నిర్ణేతలు నియమించారు.ఏఎంసి డైరెక్టర్, తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి సిద్ధప్ప రెడ్డి పోలమ్మ ఆధ్వర్యంలో జరిగాయి.కాలనీలో మహిళలు పెద్ద ఎత్తున ఉత్సాహంగా ముగ్గులు పోటీల్లో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేసి తమ ప్రతిభను చాటుకున్నారు. అనంతరం తిరుపతి పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్,కోకర్ల మధు యాదవ్ కాలనీవాసులు కు సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు శంషుద్దీన్,దారా సురేష్,కోట మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి కోటేశ్వరరావు,సుహాసిని ,గూడూరు కిరణ్,నంద మోహన్,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాల్లో భారీగా కోడి పందేలు



ఖమ్మం, జనవరి 16, సంక్రాంతి పండుగ వేళ తెలంగాణ-ఆంధ్ర సరిహద్దుల్లో కోడి పందాల జోరు శిఖర స్థాయికి చేరింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడుకు సమీపంలోని ఏలూరు జిల్లా గ్రామాల్లో పందెం రాయుళ్లు లక్షల్లో బెట్టింగ్ కాస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో పోలీసుల నిఘా పెరగడంతో, వేలాది మంది జూదరులు కారుల్లో ఆంధ్ర వైపు తరలివెళ్తున్నారు. మామిడి, పామాయిల్ తోటల్లో ఫ్లడ్ లైట్ల మధ్య రాత్రిపూట కూడా పందాలు సాగుతున్నాయి. కోడి కత్తుల పోరుతో పాటు పేకాట, గుండాట వంటి జూదాలు కూడా జోరుగా నడుస్తున్నాయి.సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు తెలుగు రాష్ట్రాల్లో పండుగ సందడి కంటే కోడి పందాల జోరే ఎక్కువగా కనిపిస్తుంది. ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల్లో ఈసారి పందాల వేడి శిఖర స్థాయికి చేరింది. తెలంగాణలో పోలీసులు నిఘా పెంచడంతో.. పందెం రాయుళ్లు పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ సరిహద్దు గ్రామాలకు క్యూ కట్టారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలానికి ఆనుకుని ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలు ఈసారి కోడి పందాలకు ప్రధాన కేంద్రాలుగా మారాయి. ఏలూరు జిల్లాలోని కుక్కునూరు, చీరవల్లి, శ్రీధర్ వేలేరు, వేలేరుపాడు మండలం మేడేపల్లి వంటి గ్రామాల్లో బుధవారం ఉదయం నుంచే పందాలు మొదలయ్యాయి. కొన్ని చోట్ల స్థానిక ప్రజాప్రతినిధులే స్వయంగా ఈ పందాలను ప్రారంభించడం గమనార్హం.మామిడి తోటలు, పామాయిల్ తోటలు పందెం వేదికలుగా మారిపోయాయి. రాత్రి వేళల్లో కూడా పందాలు నిర్వహించేందుకు ఫ్లడ్ లైట్లు, జనరేటర్లు సిద్ధం చేశారు. సంక్రాంతి సమయంలో కోడి పందాలు అనేది కేవలం వినోదం మాత్రమే కాదు.. దీని వెనుక ఒక పెద్ద ఆర్థిక వ్యవస్థ నడుస్తుంది. పందెం కోళ్లను పెంచడం ఒక ప్రత్యేక కళ. వీటికి బాదం, పిస్తా, జీడిపప్పు వంటి బలవర్ధకమైన ఆహారంతో పాటు మాంసాహారాన్ని కూడా ఇస్తుంటారు. ఒక్కో పందెం కోడి ధర వేల నుంచి లక్షల రూపాయల వరకు ఉంటుంది.కోడి కాళ్లకు కట్టే కత్తులను ప్రత్యేకంగా తయారు చేస్తారు. వీటిని 'కోడి కత్తులు' అంటారు. ఈ కత్తులు ఎంత పదునుగా ఉంటాయంటే.. తగిలితే క్షణాల్లో ప్రత్యర్థి కోడి ప్రాణాలు కోల్పోతుంది. పందెం రాయుళ్ల కోసం నిర్వాహకులు ప్రత్యేకంగా విందులు, విలాసాలు ఏర్పాటు చేస్తారు. తెలంగాణలోని భద్రాద్రి, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల నుంచి వందల సంఖ్యలో కార్లలో ధనవంతులు, వ్యాపారులు ఏపీకి తరలివెళ్లారు. కోడి పందాలు జరిగే చోట కేవలం పందాలే కాకుండా పేకాట, గుండాట వంటి ఇతర జూదాలు కూడా జోరుగా సాగుతున్నాయి. దీని వల్ల సామాన్యులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఒక్కో పందెంలో లక్షల రూపాయలు ఓడిపోవడంతో చాలా కుటుంబాలు అప్పుల పాలు అవుతున్నాయి. కొంతమంది తమ ఆస్తులను, భూములను కూడా అమ్మేసుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది.సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో యువత ఈ జూదానికి బానిస అవుతున్నారు. ఇది వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతోంది. జూదంలో సంపాదనంతా పోవడంతో భార్యాభర్తల మధ్య గొడవలు రావడం, కుటుంబాలు విచ్ఛిన్నం కావడం వంటి సంఘటనలు పెరుగుతున్నాయి. తెలంగాణ వైపు పోలీసులు అడుగడుగునా తనిఖీలు చేపట్టినప్పటికీ.. పందెం రాయుళ్లు దొడ్డిదారిన సరిహద్దులు దాటుతున్నారు.ఏపీ సరిహద్దుల్లో పోలీసులు పెద్దగా పట్టించుకోకపోవడంతో నిర్వాహకులు స్వేచ్ఛగా పందాలు నిర్వహిస్తున్నారు. ఇనుప తీగలతో కంచెలు వేసి, కేవలం డబ్బులు కాచే వారిని మాత్రమే లోపలికి అనుమతిస్తూ రహస్యంగా వ్యవహారాలు నడుపుతున్నారు. ఒక్క రోజులోనే సరిహద్దుల్లో సుమారు రూ. 5 నుంచి 10 కోట్ల వరకు చేతులు మారినట్లు అంచనా.

## సంక్షేమం సరే....ప్రజాసమస్యలు సంగతేంటీ

హైదరాబాద్, జనవరి 16, (న్యూస్ పల్స్)తెలంగాణలో ప్రస్తుతం సంక్షేమం వర్సెస్ అభివృద్ధి అనే అంశం హాట్ టాపిక్ గా మారుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తన ఆరు గ్యారెంటీల అమలుకు పెద్దపీట వేసింది. 2025-26 బడ్జెట్‌లో ఏకంగా రూ. 56,000 కోట్లను కేవలం ఈ గ్యారెంటీల కోసమే కేటాయించడం ప్రభుత్వ ప్రాధాన్యతలను స్పష్టం చేస్తోంది. అయితే, ప్రజలను నేరుగా ఆకట్టుకునే నగదు బదిలీ, ఉచిత పథకాలపై పెడుతున్న దృష్టి, రాష్ట్ర భవిష్యత్తుకు కీలకమైన మౌలిక సదుపాయాల కల్పనపై తగ్గిపోతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. రోడ్ల మరమ్మతులు, మురుగునీటి పారుదల వంటి ప్రాథమిక పనులు కూడా నిధుల లేమితో అగిపోవడం ప్రజల్లో అసంతృప్తికి కారణం అవుతోంది. ముఖ్యంగా గతంలో ఆర్భాటంగా ప్రకటించి శంకుస్థాపనలు చేసిన పలు ప్రాజెక్టుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఉదాహరణకు, ఓటూ రెండో దశ పనులకు రాష్ట్ర ప్రభుత్వం తన వంతు వాటాగా ఇవ్వాల్సిన సుమారు రూ. 381 కోట్లు విడుదల చేయకపోవడంతో ఆ ప్రాజెక్టు పట్టాలెక్కడం లేదు. అదేవిధంగా, దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని పలు రైల్వే ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధుల బకాయిలు పెరిగిపోవడం వల్ల పనులు మందగించాయి. కేవలం రైల్వేలే కాకుండా, సాగునీటి రంగంలో అత్యంత కీలకమైన దేవాదుల వంటి ప్రాజెక్టులు నిధుల కొరత కారణంగా 2025 నాటికి పూర్తి కావాల్సిన గడువును దాటి 2027కు వాయిదా పడ్డాయి.ప్రభుత్వ వ్యూహం ప్రధానంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం , పేదలకు తక్షణ ఊరటనివ్వడం చుట్టూ తిరుగుతోంది. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి వంటి పథకాలు లబ్ధిదారులకు మేలు చేస్తున్నా.. దీర్ఘకాలికంగా ఆదాయాన్ని సృష్టించే మౌలిక సదుపాయాల కల్పన అటకెక్కడం ఆందోళనకు గురిచేస్తోంది. ప్రభుత్వ కాంట్రాక్టర్లకు వేల కోట్ల రూపాయల బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో, కొత్త పనులు చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. దీనివల్ల గ్రామాలు, పట్టణాల్లో చిన్న చిన్న అభివృద్ధి పనులు సైతం నిలిచిపోయి, ప్రజలు రోజువారీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ , రీజినల్ రింగ్ రోడ్ వంటి భారీ ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో భూసేకరణ సవాళ్లు , నిధుల సమీకరణ పెద్ద అడ్డంకులుగా మారాయి. ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనం వంటి అత్యవసర ప్రాజెక్టుల విషయంలో శంకుస్థాపన చేసినా, అసలు పనులు ప్రారంభం కావడానికి నెలల తరబడి సమయం పడుతోంది. ఆరోగ్య, విద్యా రంగాల్లో మౌలిక వసతుల లేమిపై నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఆరు గ్యారెంటీల అమలు కోసం చేస్తున్న అప్పులు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టే అవకాశం ఉండటంతో, భవిష్యత్తులో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం మరింత కష్టతరం కానుందిన్న ఆందోళన వ్యక్తమవుతోంది. కేవలం సంక్షేమ పథకాలతోనే ఓటర్లను మెప్పించవచ్చని భావించడం ప్రభుత్వానికి రాజకీయంగా రిస్క్ తో కూడుకున్న వ్యవహారమే. ఎందుకంటే, ప్రజలు పథకాలతో పాటు మెరుగైన రోడ్లు, సాగునీరు, మౌలిక సదుపాయాలను కూడా కోరుకుంటారు. నిధులన్నీ పథకాలకే మళ్లిస్తూ, కంటికి కనిపించే అభివృద్ధిని విస్మరించడం వల్ల మధ్యతరగతి, పట్టణ ఓటర్లలో వ్యతిరేకత మొదలవుతోంది. సంక్షేమానికి, అభివృద్ధికి మధ్య సరైన సమతుల్యత పాటించకపోతే, అది రాబోయే రోజుల్లో ప్రభుత్వంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## 600 కుక్కలను చంపేశారు...

కామారెడ్డి, జనవరి 16, (న్యూస్ పల్స్)తెలంగాణనుగ్ర్భ్బాంతికి గురి చేసిన దారుణమైన ఘటన వెలుగులోకి వచ్చింది. కామారెడ్డి జిల్లాలోని మచ్చారెడ్డి మండల పరిధిలోని ఫరీద్‌పేట్, భవానిపేట్, వాడి, పలవంచ గ్రామాల్లో గత కొన్ని రోజులుగా 500 నుంచి 600 వరకు వీధి కుక్కలను విషం ఇచ్చి చంపినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ సామూహిక హత్యలకు ఆయా గ్రామాలకు ఎన్నికైన సర్పంచ్‌లే కుట్ర 'గౌతమ్ స్ట్రే యానిమల్స్ ఫౌండేషన్' ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.మచ్చారెడ్డి మండలంలోని వివిధ గ్రామాల్లో కుక్కల మృతదేహాలు ఒక్కసారిగా కనిపించడంతో కలకలం రేగింది. స్థానికుల కథనం ప్రకారం, ఇటీవల ఎన్నికైన సర్పంచ్‌లు ఎన్నికల సమయంలో వీధి కుక్కల సంఖ్య పెరగడం, గ్రామీణ ప్రాంతాల్లో వాటి బెడదను తగ్గించడానికి ఈ "షార్ట్‌కట్"ను ఎంచుకున్నారు. ఆహారంలో విషం కలిపి లేదా విషపూరిత ఇంజెక్షన్ల ద్వారా మూగజీవాలను దారుణంగా చంపారని, అనంతరం ఆధారాలు లేకుండా రహస్యంగా వాటి మృతదేహాలను పూడ్చిపెట్టారని తెలుస్తోంది.వీధి కుక్కల సమస్యపై సుప్రీంకోర్టు ఇటీవల స్పందిస్తూ, కుక్కలను చంపాలని తాము ఆదేశించలేదని, 'పశువుల జనన నియంత్రణ' నిబంధనల ప్రకారం వాటిని నిర్వహించాలని చెప్పింది.

## ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు 10 వేల రూపాయలు ఆర్థిక సాయం



కోట :జనవరి16 (శ్రీ చక్ర): గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం. సునీల్ కుమార్ సూచన మేరకు తిరుపతి పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో కోట పట్టణం షాదిమంజిల్ నందు వాచ్ మెన్ గా పనిచేస్తున్న శ్యాంసుందర్‌పురం కాలనీ కి చెందిన వెంకటయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసివైద్య ఖర్చుల నిమిత్తం మాజీ ఎంపీపీ మాణికల.పవన్ కుమార్ చేతులమీదుగా పది వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ శంషుద్దీన్ తెలుగుదేశం పార్టీ నాయకులు నౌషాద్,నాయాబ్,తల్లం. శ్రీనివాసులు,మునునూరు మునిరాజ,నందా. మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ముక్తిగురువు శ్రీకృష్ణాజీ ప్రత్యేక దర్శనం ఏకం ఆలయము నందు దీక్ష ఆశీర్వచనం



బత్తల వల్ల జనవరి 16(శ్రీ చక్ర) వరదయ్యపాలెం బత్తలవల్లం నిర్మించిన ఏకం ఆలయము నందు సంక్రాంతి సంబరాలు సందర్భంగా ఆచార్య ఆనంద గిరీజి, ఆచార్య సమదర్శినిజీ, లోకేష్ దాసాజీ, లక్ష్మీ దాసాజీ, సునీల్ దాసాజీ,ఆధ్వర్యంలో "ఏకం" పరిసర ప్రాంత గ్రామాల ప్రజలకు ప్రత్యేకంగా ఆలయదర్శనం, గురు దర్శనం, దీక్ష, ఆశీర్వచనం కల్పించారు. ఈసందర్భంగా శ్రీ కృష్ణాజీ మాట్లాడుతూ అమ్మా భగవాన్ల తో 1995బి1996సంవత్సరాల మధ్యలో ఈ ప్రాంతాన్ని సందర్శించి ఇక్కడ అద్భుతమైన ఆలయం కట్టాలని భగవాన్ సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు ఈ సందర్భంగా కృష్ణాజీ మాట్లాడుతూ 1 గ్రామంలోనీ ప్రజలు బాగుండాలి, 2ఆ కుటుంబంలోని అందరూ బాగుండాలని 3 భగవంతునితో మీరు ఏకం అవాలని అంటే నువ్వు నేను ఒకటే అని దీక్షలో భాగంగా భక్తులను ఆశీర్వదించి సంతోషంగా సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలని, ప్రతి సంవత్సరం ఇక్కడ మీతో కలిసి సంక్రాంతి సంబరాలలో ప్రత్యేకంగా పాల్గొంటానని తెలిపారు. అనంతరం భక్తులకు దర్శనం, దీక్ష, ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమం లో లోకా ఫౌండేషన్ ఆధ్యాత్మిక కార్యక్రమ కోఆర్డినేటర్ బొప్పన రమేష్, శ్రీ కాళహస్తి మాజీ శాసన సభ్యులు శ్రీ ాఅం నాయుడు, వరదయ్యపాలెం ప్రముఖులు బొప్పన తిలక్ బాబు, పన్నెం నిర్మల్ కుమార్,, ఉదయం, తడ శ్రీనివాసులు, హరినాయుడు ,సుబ్రహ్మణ్యం రెడ్డి, భాస్కర్ రెడ్డి శుభరాత్రి అమ్మ, పృథ్వి రవి, బ్యాటరీ ఉదయ్, బంగారు రాజు విజయకుమార్, హరిప్రసాద్ చౌదరి, తడ శ్రీనివాసులు,చందు కళ్యాణి, దిలీప్ రాయల్, వేలూరు సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. తధానంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

## శ్రీ శ్రీ శ్రీ మహాలక్ష్మమ్మ తల్లి సేవ లో టీడీపీ నేత వినోద్ కుమార్ రెడ్డి

కోట : జనవరి 16 (శ్రీ చక్ర):కోట మండలం కోటలోని మహాలక్ష్మమ్మ యూత్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సంక్రాంతికి శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మమ్మ తిరునాళ్లను అంగరంగ వైభవముగా నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా ఈ సంవత్సరం మహాలక్ష్మమ్మ తల్లి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం టిడిపి నేత నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డిని మహాలక్ష్మమ్మ యూత్ సభ్యులు ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో ఉత్సవాలకు విచ్చేసిన నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డికి ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయ సంప్రదాయం ప్రకారం కండువా వేసి ఆహ్వానించారు.అనంతరం పండితులు మహా లక్ష్మమ్మ అమ్మవారికి విశిష్ట పూజలు నిర్వహించి వినోద్ కుమార్ రెడ్డికి హారతి అందించి తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ సందర్భంగా నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహాలక్ష్మి అమ్మ వీధి ప్రజలు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా తమను ఉత్సవాలకు ఆహ్వానించి వారి ప్రేమాభిమానాలు చూపుతున్నారని వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ షేక్ మోబిన్ భాష,తూపిలి రాధా కృష్ణా రెడ్డి తదితరులు ఉన్నారు.



శ్రీచక్ర
శనివారం జనవరి 17 2026

## తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారికి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి దంపతులు కుంకుమార్చన పూజలు



తిరుపతి, జనవరి 16 (శ్రీచక్ర): తిరుపతిలోని తిరుచానూరులో వెలసిన శ్రీ పద్మావతి అమ్మవారికి టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి, ఆయన భార్య బైరెడ్డి భారతమ్మ, కూతురు బైరెడ్డి శర్వాణిలు కుటుంబ సమేతంగా శుక్రవారం కుంకుమార్చన, విశేష పూజలు చేసి శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. టీ టీ డి అధికారులు, అర్చకులు బైరెడ్డి రాజశేఖరరెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి కుంకుమ, తీర్థ ప్రసాదం అందజేసి శేష వస్త్రం, పూలమాలతో సన్మానం చేశారు.

## ప్రభుత్వ పథకాల పేరుతో సైబర్ నేరగాళ్ల మోసాలు

**సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**


**బ్యాంకు ఖాతాల ఓటిపిలు చెబితే మోసపోతారు... జాగ్రత్త!**

**డీఐజీ , కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్**



కర్నూలు, జనవరి 16 (శ్రీచక్ర): ప్రభుత్వ పథకాలైన పీఎం కిసాన్, ముద్ర లోన్స్, సూర్యఘర్, అమ్మవడి వంటి పథకాల పేరుతో సోషల్ మీడియాలో ఫేక్ లింకులను పంపి సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని , ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఐజీ , కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం తెలిపారు. ఇది ప్రభుత్వం ప్రారంభించిన కొత్త పథకం. ఇప్పుడే దరఖాస్తు చేసుకోండి. మీకు రూ. లక్షలలో రాయితీ' అంటూ ఆకర్షించి ఖాతాలను కొల్లగొడుతున్నారు. ఆయా పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారిని ఎంచుకొని మోసాలకు పాల్పడుతున్నారని, ఇలాంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆయా పథకాల పేరుతో మొబైల్ కు వచ్చే తెలియని , ఫేక్ల్ లింకులను క్లిక్ చేయవద్దన్నారు. ఓటీపీలు చెబితే మోసపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. డిఐజి , జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ సూచనలు...అపరిచిత లింకులను నమ్మవద్దు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన దరఖాస్తుల కోసం అధికారిక వెబ్‌సైట్‌లను మాత్రమే ఉపయోగించాలి. వ్యక్తిగత సమాచారం షేర్ చేయవద్దు. బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ, పాస్‌వర్డ్‌లను ఎవరితోనూ పంచుకోవద్దు. అపరిచిత కాల్స్ వస్తే 1930 నంబరుకు కాల్ చేయాలి. అదేవిధంగా లిలిలి.ఇఎవతీఇతీతిఎవ.ణనీల.తినిలో ఫిర్యాదు చేయాలి. ఇలాంటి మోసాల గురించి కుటుంబసభ్యులు, స్నేహితులకు తెలియజేసి సైబర్ మోసాల బారిన పడకుండా అవగాహన పెంచాలి. ప్రభుత్వ పథకాల సమాచారం కోసం http://www.gov.inని లాంటి అధికారిక డొమైన్‌లను మాత్రమే ఉపయోగించాలి.

## క్రీడలను,క్రీడాకారులను ప్రోత్సహిస్తాం రాజ్యసభ మాజీ సభ్యుడు టిజి వెంకటేష్



కర్నూలు, జనవరి 16 (శ్రీచక్ర): ప్రతిభగల క్రీడాకారులను, క్రీడలను ప్రోత్సహించడమే టిజీవి సంస్థల లక్ష్యమని రాజ్యసభ మాజీ సభ్యుడు టిజీ వెంకటేష్ అన్నారు. ఇటీవల ఆత్రేయపురంలో జరిగిన జాతీయస్థాయి డ్రాగన్ బోట్ పోటీల్లో టిజి వెంకటేష్ కర్నూలు బోటింగ్ క్లబ్ జట్టు పాల్గొని రెండవ స్థానం సాధించడంతో, శుక్రవారం నగరంలోని తన కార్యాలయంలో ఆయన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ తాను మంత్రిగా ఉన్న సమయంలో నగరవనం చెరువు అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. టీజీవి డ్రాగన్ బోట్ క్లబ్ క్రీడాకారులు మంచి ప్రతిభ చూపి జాతీయస్థాయిలో రాణించడం శుభ పరిణామం అన్నారు. జట్టు సభ్యులందరికీ స్పోర్ట్స్ కిట్లను,బహుమతులను టీజీవి సంస్థల నుండి అందిస్తానని ప్రకటించారు. చెడు వ్యసనాల బారిన పడకుండా క్రమశిక్షణతో అంకితభావంతో సాధన చేసి క్రీడా రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ వాటర్ స్పోర్ట్స్ శిక్షకుడు చంద్రశేఖర్, రాష్ట్ర డ్రాగన్ బోట్ అసోసియేషన్ కార్యదర్శి అవినాష్ శెట్టి, ఉపాధ్యక్షుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూల్ ఏపీఎస్ ఆర్టీసీ బస్సు స్టేషన్ లో చోరీకి పాల్పడిన మహారాష్ట్రకి చెందిన ఇద్దరు మహిళా దొంగల అరెస్ట్

## కర్నూల్ 4వ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ విక్రమ సింహ




కర్నూలు, జనవరి 16 (శ్రీచక్ర): నవంబర్ 30 వ తేదీన కర్నూల్ ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ లో కోయిలకుంట్లకు చెందిన శారదా అనే మహిళ తన భర్తతో కలిసి హైదరాబాద్ నుండి కర్నూల్ కి వచ్చి, కోయిలకుంట్లకి వెళ్ళడానికి బస్సు కోసం వేచి ఉండగా, ప్రయాణీకుల లాగా ఇద్దరు మహిళలు బురఖాలు ధరించి ఫిర్యాది బస్సు ఎక్కుతున్న సమయంలో ఆ ఇద్దరు మహిళలు ఆమెను సమీపించి అందులో ఒకరు ప్రయణీకులను బస్సు ఎక్కకుండా కాలు బోర్డు మీద నిలబడి కాసేపు అక్కడే నిల్చొనగా, మరో మహిళ ఫిర్యాది బాగ్ నందు ఉంచిన వాలెట్ ను, అందులోని 9 తులాల బంగారు నగలను చాకచక్యంగా దొంగలించుకొని ఇద్దరు అక్కడి నుండి పరారు అయ్యారు. సదరు శారదా ఫిర్యాదు మేరకు కేసు నమోదు పరచుకొని, అందుబాటులో ఉన్న సీసీటీవీ ఫుటేజ్ ల ఆధారంగా సదరు మహిళలు ఎవరనే విషయంగా తమిళనాడు, కర్ణాటక, విజయవాడ, విశాఖపట్నం లకు సిబ్బందిని పంపి విచారించడం జరిగింది... అయితే వారి గురించి సరైన ఆచూకి లభించలేదు. సీఐ విక్రమ్ సింహ వివరాలు వెల్లడించారు. సంక్రాంతి సందర్భంగా ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా దొంగతనాలు నిరోధించడానికి నాల్గవ పట్టణ స్టాఫ్ ని కొందరిని మఫ్టీ లో ఉంచడం జరిగింది. మొన్నటి రోజున ఇద్దరు మహిళలు అనుమానాస్పదంగా బస్సు స్టాండ్ నందు తిరుగుతుండగా నాల్గవ పట్టణ సిబ్బంది సుబ్బారాయుడు, ఈశ్వర్, మురళీధర్ మరియు జీనస్ లు వారిని మహిళా పోలీసుల సహాయంతో పోలీస్ స్టేషన్ కి తీసుకుని వచ్చి, హాజరు పరచగా, విచారణలో భాగంగా 1) రోజీ సుల్తానా, 2)షేక్ రఫీకా, వీరి ఇద్దరిదీ అకోల జిల్లా కేంద్రం, మహారాష్ట్ర గా గుర్తించడం జరిగింది. అకోలా పోలీస్ వారితో విచారించుకొగా వీరు పడువు వృత్తి చేస్తూ, అప్పుడప్పుడు ఇలాంటి దొంగతనాలు చేస్తున్నట్టుగా తెలుస్తోంది. గత సంవత్సరం జనవరి నెలలో వీరి పై మహా రాష్ట్ర లోని ఔరాంగాబాద్ లోనూ బాగ్ లిఫ్టింగ్ దొంగ తనం కేసులు నమోదు అ య్యాయి. అంతేగాక నవం బర్ 30 వ తేదీన 9 తులాల బంగారు ఆభరణాలు చోరీ చేసినది కూడా వీళ్ళే అని గుర్తించడమైనది. చోరీ సొత్తు గురించి విచారించగా హైదరాబాద్ లోని చార్మినార్ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తికి విక్రయించినట్టుగా తెలియ వచ్చింది. సదరు చోరీ సొత్తు రికవరీ గురించి ఒక ౹ాఎ సహా సిబ్బందిని హైదరాబాద్ కి పమొయించడం జరిగింది. శుక్రవారం సదరు మహిళలను అరెస్ట్ చేసి మేజిస్ట్రేట్ ముంది హాజరు పరచగా వారిని రిమాండ్ కి ఆదేశించాగా వారిని కర్నూల్ సబ్ జైలుకి తరలించడమైనది.

## కమనీయం శ్రీ రామలింగేశ్వర స్వామి మహా రథోత్సవం

**-రాంపురం రెడ్డి సోదరులను భారీ గజ మాల పూలమాలలతో ముంచిన అభిమానులు**

**-భారిగా తరలివచ్చిన భక్తులు**

**-అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు**









మంత్రాలయం ,జనవరి 16,(శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని పవిత్ర తుంగభద్రా నదీ తీరాన వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి మహా రథోత్సవం ఆలయ ధర్మకర్త వై. సీతారామిరెడ్డి , ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ,రాంపురం రెడ్డి సోదరుల ఆధ్వర్యంలో శుక్రవారం కమనీయంగా జరిగింది. ఈ సందర్భంగా రామలింగేశ్వరస్వామి కి పురోహితులు పండితులు తెల్లవారుజామున నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం రామలింగేశ్వర స్వామి ని రాంపురం రెడ్డి సోదరులు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, సీతారామిరెడ్డి, ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి, గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, ప్రదీప్ రెడ్డి,ధరణి రెడ్డిపాటు వారి కుటుంబ సభ్యుల తో పాటు వైసీపీ జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి, రుద్రగౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రామలింగేశ్వర స్వామి ప్రతిమను మహారథంపై ఆశీనులను చేసి మంగళ హారతి ఇచ్చి పూజలు చేసి , భక్తుల హర్ష ధ్వనుల మధ్య బాజాభజంత్రీల మధ్య మహా రథోత్సవాన్ని కన్నుల పండుగగా ఊరేగించారు. ఈ జాతర ఉత్సవాలలో భారీ ఎత్తున చుట్టూ ప్రక్కల గ్రామ ప్రజలు , భక్తులు, అభిమానులు తరలివచ్చారు. దీంతో రాంపురం గ్రామంలో జన సంద్రంగా మారింది. భారీ బందోబస్తు:- రామలింగేశ్వర స్వామి మహారథోత్సవం సందర్భంగా ఉత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి నేతృత్వంలో మంత్రాలయం సిఐ రామాంజులు , మంత్రాలయం ఎస్ఐ మల్లికార్జున , మాధవరం ఎస్ఐ విజయకుమార్ అధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి






ఎమ్మిగనూరు, జనవరి, 16 (శ్రీ చక్ర):- ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్ సి)ఆసుపత్రిని సందర్శించి, హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ (హెచ్ డి సి)సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రస్తుతం ఉన్న 50 పడకల నుంచి 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడం, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం, అధికంగా ప్రసవాలు చేయడం, గుండెపోటు మరియు హార్ట్ స్ట్రోక్ కేసులకు తక్షణ చికిత్స వంటి అంశాలపై విస్తృతంగా ప్రభుత్వ వైద్యులతో ఎమ్మెల్యే బీవీ.జైనాగేశ్వర్ రెడ్డి చర్చించారు. ప్రత్యేకంగా ఎస్టిఈఎంఐ ప్రోగ్రామ్ కింద గుండెపోటు బాధితులకు వెంటనే చికిత్స అందించాల్సిన టెనెక్టేస్ ఇంజెక్షన్లు ఒక్కటే రూ.40,000 ? రూ.50,000 వేల రూపాయల వరకు విలువైన ఇంజక్షన్లను నిరంతరం ప్రభుత్వ వైద్యశాలలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారులను ఎమ్మెల్యే బీవీ.జైనాగేశ్వర్ రెడ్డి ఆదేశించారు. అలాగే ఆసుపత్రిలో ఉన్న డాక్టర్లు, నర్సులు మరియు ఇతర సిబ్బంది ఖాళీలను తక్షణమే భర్తీ చేయడం, అవసరమైన వైద్య పరికరాలను సి ఎస్ ఆర్ నిధుల ద్వారా సమకూర్చడం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, కాంపౌండ్ వాల్ నిర్మాణం వంటి అంశాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మిగనూరు సిహెచ్ సి ఆసుపత్రిని అత్యవసర వైద్య సేవలు అందించే కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. ముఖ్యంగా క్రిటికల్ కేసులకు తక్షణ స్పందన ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తున్న డాక్టర్లు మరియు వైద్య సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ డి సి సభ్యులు, ఆసుపత్రి సూపరింటెండెంట్, ఏఎంసీ చైర్మన్, స్థానిక నాయకులు, ఆసుపత్రి సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.


## జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ లోని ఖాళీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం




కర్నూలు లీగల్, జనవరి 16 ( శ్రీ చక్ర): కర్నూలు జిల్లా న్యాయ సేవాది,కార సంస్థలో రికార్డు అసిస్టెంట్-1, ఫ్రంట్ ఆఫీస్ కో-ఆర్డినే టర్-1, డేటా ఎంట్రీ ఆపరేటర్-1 రెగ్యులర్ ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి. లీలా వెంకట శేషాద్రి తెలిపారు. జిల్లా కోర్టులోని న్యాయ సేవాసదన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ నిరుద్యోగ యువత పై పోస్టులకు దరఖాస్తు చేసుకోవా లని కోరారు. ఈ పోస్ట్ ల యొక్క నోటిఫికేషన్ అప్లికేషన్స్ కర్నూలు జిల్లా కోర్టు వెబ్సైట్ http://www.ecourtskurnool.com& kurnool. dcourts. gov.in అందుబాటులో కలవని తెలిపారు. ఈ నెల జనవరి 27వ తేదీ సాయంత్రం5 గంటలలోగా చెర్మన్, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, జిల్లా కోర్ట్ కాంపౌండ్,కర్నూలు అడ్రస్కు రిజిస్టర్ పోస్టు ద్వారా గాని స్పీడ్ పోస్ట్ ద్వారాగానిమాత్రమేతమ దరఖాస్తులను పంపాలని కోరారు.

## వృద్ధ మహిళలకు ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా చీరలు పంపిణీ

వరదయ్యపాలెం జనవరి 16(త్రి చక్ర)నాగలాపురం మండలం వెళ్ళూరు చర్చిలో ఎమ్మెల్యే కు ఘన స్వాగతంనాగలాపురం మండలం వెళ్ళూరు చర్చ్ లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతులు మీదుగా వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. శుక్రవారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కు చర్చ్ నిర్వాహకులు, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రజలు కుల, మతాలకు అతీతంగా ఎవరి పద్ధతులు, ఆచారాలు వారు అనుసరిస్తూ ప్రశాంత వాతావరణంలో పండుగలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా పేదలకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో చర్చ్ నిర్వాహకులు, ప్రజా ప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





## ఏపీలో భారీగా ఫుల్లరిన్ నిక్షేపాలు

కడప, జనవరి 16, రాయలసీమను రతనాలసీమ గా పేర్కొంటారు. ఖనిజ సంపదకు పెట్టింది పేరు కూడా. అందుకే ఖనిజాల కాణాచి అంటారు. చిత్తూరు, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల్లో ఖనిజ నిక్షేపాలు అధికం. రాయలసీమలో దొరికే ఖనిజ నిక్షేపాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయని.. ఇది అత్యంత విలువ చేసే గని అని అమెరికా పరిశోధనల్లో తేలినట్లు ప్రచారం నడుస్తోంది. ముఖ్యంగా తిరుపతి జిల్లాలోని మంగంపేట బెరైటీస్ గనుల్లో అరుదైన ఫుల్లరిన్ ఖనిజా నిక్షేపాలు ఉన్నట్లు పరిశోధనల్లో తేలినట్లు సమాచారం. నానో టెక్నాలజీకి కీలకమైన ఫుల్లరిన్ వెలికి తీస్తే దేశ భవిష్యత్తే మారిపోతుంది. ప్రస్తుతం దీనిపైనే పెద్ద చర్చ నడుస్తోంది.సుమారు 18 సంవత్సరాల కిందట మంగంపేటగనుల్లో భారీగా ఫుల్లరిన్ నిక్షేపాలు ఉన్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. అప్పటినుంచి లోతైన అధ్యయనం కొనసాగుతోంది. ఫుల్లరిన్ అనేది కార్బన్ మిళితమైన ఓ పదార్థం. గోళ, స్థూపాకార ఆకృతుల్లో ఉండే ఖనిజం. అయితే ఇది ఉక్కు కంటే దృఢత్వంలో 2005 రెట్లు ఎక్కువ. పది రెట్లు తేలికైంది కూడా. అందుకే అమెరికా లోతైన పరిశోధనలు చేపట్టింది. మిగతా దేశాలు సైతం ఇప్పుడు అదే పనిలో ఉన్నాయి. మంగంపేట బెరైటీస్ గని పరిసరాల్లో మొత్తం 156 ప్రాంతాల్లో పెద్ద ఎత్తున నమూనాలు సేకరించి పరీక్షించారు. భువనేశ్వర్ లోని ఐఎంఎంటీ బృందం సైతం ఇక్కడ నమూనాలను సేకరించింది. కానీ తరువాత ఎందుకో సైలెంట్ అయింది.ఫుల్లరిన్ అనేది ప్రత్యేక ఖనిజం. ఎన్నో రకాల ప్రయోజనాలు దీని సొంతం. బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు, పిడుగుపాటు నుంచి రక్షణకు విమానాలకు పైపూతగా దీనిని వాడుతారు. క్షిపణులకు ఈ పూత రాస్తే రాడార్లు కూడా పసిగట్టలేవు. ప్రధానంగా ఇంధన వాహకాల తయారీలో ఈ ఖనిజాన్ని ఎక్కువగా వినియోగిస్తారు. మైక్రో ఎలక్ట్రో మెకానికల్ సిస్టమ్స్, సోలార్ ఎనర్జీ టెక్నాలజీ పరంగాను దీనిని వాడుతారు. ఇంతటి ఈ ఖనిజంపై అమెరికా సీరియస్ గా పరిశోధనలు చేస్తోంది. సక్సెస్ అయితే ఈ ఖనిజం నిజంగా బంగారమే. ఈ దేశ తలరాతనే మార్చేస్తుంది.

## పదవీ గండం

### తెరపైకి కొత్త నేతలు

నెల్లూరు, జనవరి 16, కూటమి ప్రభుత్వం ఏర్పాటయి రెండేళ్ల సమయం దగ్గరపడుతున్న కొద్దీ కొందరు మంత్రుల్లో టెన్షన్ ఎక్కువగా ఉంది. ప్రధానంగా ఇద్దరు మంత్రుల్లో టెన్షన్ ఎక్కువగా కనపడుతుంది. ఇద్దరు మంత్రులు ఇప్పుడు ఏ విషయంలోనూ వెనక్కు తగ్గడం లేదు. ఇప్పటి వరకూ కొంత మౌనంగా ఉన్నప్పటికీ త్వరలో జరిగే మంత్రి వర్గ విస్తరణలో తమ పదవికి గండం ఏర్పడుతుందనుకున్నారో.. ఏమో..ఈ ఇద్దరు మాత్రం తరచూ మీడియాలో కనిపిస్తున్నారు. ప్రధానంగా విపక్ష నేత వైఎస్ జగన్ పై విమర్శలు చేయడంలో వీరిద్దరూ ముందుంటున్నారు. నిన్న మొన్నటి వరకూ వంగలపూడి అనిత లేకుంటే.. నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు వంటి వారు మాత్రమే ఎక్కువ విమర్శలు చేసేవారు. ఇక నారాయణ సరేసరి.తాజాగా ఈ జాబితాలోకి మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, సవిత చేరిపోయారు. ఏవిషయంలోనూ వీరు వెనక్కు తగ్గకుండా తాము జగన్ ను విమర్శించడంలో ముందున్నామని చెప్పకనే చెబుతున్నారు. ఆనం రామనారాయణరెడ్డి దేవదాయ శాఖ కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నిన్న మొన్నటి వరకూ ఆయన శాఖపై మాత్రమే స్పందించేవారు. కానీ మంత్రివర్గ విస్తరణలో ఆనం ను తప్పించి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి కానీ, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. మరొకవైపు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కూడా మంత్రి పదవి ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో నెల్లూరు నుంచి ఆనంను తప్పించి వీరిలో ఒకరికి చంద్రబాబు కేబినెట్ లో స్థానం కల్పించే ఛాన్స్ ఉందన్న ప్రచారం తో ఆనం అలెర్ట్ అయినట్లు కనపడుతుందిఇక మరొక మంత్రి ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన సవిత కూడా ఈ మధ్య కాలంలో యాక్టివ్ గా ఉన్నారు. సవిత నిన్న మొన్నటి వరకూ పెద్దగా మీడియాలోకనిపించలేదు. బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న సవిత పదవికి గండం పొంచి ఉందని ప్రచారం జరుగుతుంది. అనంతపురం జిల్లాలో సీనియర్ నేతలున్నప్పటికీ వారిని కాదని కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికైన సవితకు తొలిదఫా లో మంత్రి పదవి లభించింది. అయితే ఆమె కొన్ని వివాదాలకు కూడా కారణమయ్యారు. సవిత పనితీరుపై పార్టీ నాయకత్వం కూడా గత కొంత కాలంగా సంతృప్తి కరంగా లేకపోవడంతో ఆమెను కేబినెట్ నుంచి విస్తరణలో తప్పిస్తారని అంటున్నారు. సవిత స్థానంలో కాల్వ శ్రీనివాసులు పేరు వినిపిస్తుంది. పయ్యావుల కేశవ్ ను అలాగే ఉంచి సవితను తప్పిస్తారన్న ప్రచారం పెద్దయెత్తున జరుగుతుండటంతో ఆఆమె కూడా ఇటీవల కాలంలో యాక్టివ్ అయ్యారు. మరి చివరకు చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది చూడాలి.

## సంబరాల్లో రాంబాబు..

గుంటూరు, జనవరి 16, అంబటి రాంబాబు మరోసారి వైరల్ అయ్యారు. గతం మాదిరిగా సంక్రాంతి సంబరాల్లో డాన్స్ వేశారు. గుంటూరులో వైయస్సార్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. గతం మాదిరిగానే అంబటి రాంబాబు హుషారైన పాటలకు డాన్స్ చేస్తూ అలరించారు. సంబరాల రాంబాబు అనే పేరు రావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని.. తనపై గేలిచేసే ప్రయత్నమే తనకు ఈ పేరు తెచ్చిందని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం అంబటి రాంబాబు డాన్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా భోగి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా గుంటూరులో వైసీపీ ఆధ్వర్యంలో వేడుకలు ఏర్పాటు చేశారు. తెల్లవారుజామున ఆయన భోగి వేడుకలు జరిగే ప్రాంతానికి చేరుకున్నారు. డప్పు చప్పులతో వేడుకలు నిర్వహించిన ఆయన.. తనదైన శైలిలో హుషారుగా స్టెప్పులు వేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు సంబంధించిన జీవోలను భోగిమంటల్లో వేశారు.అయితే గత అనుభవాల దృష్ట్యా అంబటి రాంబాబు ఈసారి డాన్స్ వేయరని అంతా భావించారు. కానీ ఒకేసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు జగన్మోహన్ రెడ్డికి సంబంధించిన పాటలకు డ్యాన్సులతో అలరించారు అంబటి రాంబాబు. ఆయనతోపాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా డ్యాన్సులు వేయడం కనిపించింది. హుషారైన పాటలతో అక్కడ ఉన్న పార్టీ శ్రేణులు మరింతగా డాన్స్ వేసేందుకు ముందుకు వచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో.. మంత్రి హోదాలో సత్తెనపల్లి లో జరిగే వేడుకల్లో పాల్గొనేవారు అంబటి రాంబాబు. అప్పట్లో రాంబాబు పై సెటైర్లు పడేవి. పవన్ కళ్యాణ్ సంబరాల రాంబాబు అనే పేరు కూడా పెట్టారు. పవన్ కళ్యాణ్ నటించిన సినిమాలో అంబటి రాంబాబును అనుకరిస్తూ ఒక పాత్రను కూడా పెట్టారు. అప్పటినుంచి సంబరాల రాంబాబు గా ఫేమస్ అయ్యారు అంబటి రాంబాబు.ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నారు.

# కోట్ల రూపాయిల్లో పందేలు...

ఏలూరు, జనవరి 16,సంక్రాంతి పండగ రెండు రోజుల్లోనే బరుల్లో కోడి పందేలు జోరుగా జరిగాయి. కోడిపందేల్లో వందల కోట్లు చేతులు మారినట్లు సమాచారం. పెద్దయెత్తున భారీగా పందేలు కాయడంతో రెండు రోజుల్లోనూ వంద కోట్ల మేర బెట్టింగ్ లు జరిగాయని సమాచారం. రేపు కనుమ కావడంతో మరింతగా పందెంరాయుళ్లు రెచ్చిపోతారన్న అంచనాలు వినిపిస్తున్నాయి. క్రికెట్ గ్రౌండ్స్ ను మరిపించేలా కోడి పందేల బరులను ఏర్పాటు చేశారు. అన్ని సౌకర్యాలను సమకూర్చడంతో పొరుగు రాష్ట్రాల నుంచి కోడి పందేలను వీక్షించేందుకు పెద్దయెత్తున జనం తరలి వచ్చారు. పోలీసుల ఆంక్షలు ఏమాత్రం పనిచేయలేదు. యధేచ్ఛగా పందేలు కొనసాగుతున్నప్పటికీ పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. ఒక్క ఉభయ గోదావరి జిల్లాల్లోనే రెండు వందలకు పైగానే బరులున్నాయి.ప్రధానంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఈ బరులు ఎక్కువగా ఈ ఏడాది ఏర్పాటు చేశారు. అయితే ఈసారి వరసగా నాలుగుసార్లు కోడిపందేల్లో నెగ్గిన కోడి యజమానికి బుల్లెట్ బండి బహుమతిగా ఇస్తున్నారు. ఫైనల్ విజేతకు ఇన్నోవా కారును బహుమతిగా ఇచ్చేందుకు సిద్ధం చేశారు. బరుల వద్దనే ఇన్నోవా కారును కూడా ఉంచి మొదటి బహుమతి గెలిచిన కోడి యజమానికి అందచేస్తామని ప్రకటించారు. చాలా బరుల్లో పాస్ లు ఉన్న వారికి మాత్రమే గ్యాలరీలోకి అనుమతి ఇస్తున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది మరింత జోరుగా కోడి పందేలు జరుగుతున్నాయని చెబుతున్నార. తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో జనం ఇక్కడకు క్యూకట్టారు. ఇతర జిల్లాలకుచెందిన వారు కూడా ఇక్కడకు తరలి వచ్చారు.బరులవద్దనే మంచి భోజనాన్నిఅందిస్తున్నారు. కోడికూర, మటన్ బిర్యానీ, రొయ్యల వేపుడు, చేపల పులుసు తో పాటు గోదావరి జిల్లాలకు చెందిన రుచులన్నీఅక్కడకు వచ్చిన వారికి అందిస్తున్నారు. ఇక మద్యం కూడా అక్కడే అందుబాటులో ఉంది. కాస్ట్ లీ మద్యం నుంచి నానిరకం సరుకు వరకూ లభ్యమవుతుంది.ఖరీదైన కార్లు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కనిపిస్తున్నాయి. ఎక్కడి నుంచి వచ్చాయో తెలియదు కానీ అత్యంత ఖరీదైన కార్లు కూడా బరుల వద్ద కనిపిస్తున్నాయి. అంతా క్యాష్ తోనే పందేలు కాస్తున్నారు. కొన్ని చోట్ల గూగుల్, పేటీఎం ద్వారా పే చేసే సౌకర్యం కల్పించినా ఎక్కువ మంది కరెన్సీ కట్టలనే తీసుకు వచ్చి పందేలు కాస్తున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం ప్రాంతంలో జరిగిన ఒక బరిలో ఒక్క పందెంలో



దాదాపు కోట్ల రూపాయలుచేతులు మారినట్లు తెలిసింది. కరెన్సీని లెక్కపెట్టేందుకు అక్కడకు మనీ కౌంటింగ్ మిషన్లు కూడా తెచ్చారు.యుద్ధానికి ఆజ్యంపోసిన కోడి పందేలుకేవలం గెలుపోటములే కాకుండా, పందెంలో గెలిచిన వారికి ఖరీదైన రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ బైక్‌ను బహుమతిగా ప్రకటించారు. దాంతో ఈ పోటీపై రాష్ట్రంలో అందరి దృష్టి నెలకొంది. రావులపాలెంలో ఏర్పాటు చేసిన ఈ బరిలో పోరు సాగింది. నిర్వాహకులు మొత్తం ఏడు పందేలను నిర్వహించగా, అందులో 5 పందేలు ఎవరు గెలిస్తే వారికి బుల్లెట్ బైక్ ఇస్తామని ప్రకటించారు. ఒక వర్గం అసాధారణ ప్రతిభను కనబరిచి 7 పోటీలకు గాను 6 పందేలలో విజయం సాధించి ఖరీదైన బుల్లెట్ బైక్‌ను సొంతం చేసుకుంది.విజేతగా నిలిచిన గ్రూప్ వారికి డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ కేవీ సత్యనారాయణరెడ్డి, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు చిలుకూరి సతీష్ చేతుల మీదుగా రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ బైక్ అందజేశారు. పందెం కోళ్ల పోరాటం చూసి, ఈవెంట్ హాజరైన వారు ఆశ్చర్యపోయారు. కోడి పందేలలో భూములు, ఏళ్ల తరబడిగా సంపాదించిన ఆస్తులు కోల్పోయిన వాళ్లు సైతం ఉంటారు.సంక్రాంతి పండుగ వేళ కోడి పందేల జోరు కనిపిస్తుంటుంది. అయితే, చరిత్రను గమనిస్తే వీటి కారణంగా యుద్ధాలు సైతం జరిగాయని తెలుస్తోంది. అందుకు ఉదహరణే మాచర్ల, గురజాల మధ్య జరిగిన పోరు. ఏపీలో ఎంతో ముఖ్యమైన పల్నాటి యుద్ధం ప్రారంభం కావడానికి కోడిపందెమే ప్రధాన కారణం అని తెలిసిన వారు ఆశ్చర్యపోతున్నారు. పల్నాటి చరిత్రలో మాచర్ల పాలకులకు బ్రహ్మనాయుడు, గురజాల పాలకులకు నాగమ్మ మంత్రులుగా ఉండేవారు. అయితే ఓ సందర్భంలో వీరు సరదాగా కోడి పందేలు వేసుకున్నారు. కొన్ని విభేదాలను పరిష్కరించేందుకు కోడి పందేలు నిర్వహణకు నిర్ణయం తీసుకున్నారు. ఓడినవారు వనవాసం చేయాలని కండీషన్ పెట్టడంతో కోడి పందేల పోరు మరింతఉత్కంఠ రేపింది. మాచర్ల బ్రహ్మనాయుడుకు చెందిన కోడిపుంజు చిట్టిమల్లుడు, గురజాల నాగమ్మకు చెందిన కోడిపుంజు సివంగిడేగ బరిలో నిలిచాయి. హోరాహోరాగా జరిగిన కోడి పందెంలో సివంగిడేగ విజయం సాధించగా షరతు ప్రకారం ఓడిన బ్రహ్మనాయుడు వర్గం కొన్నేళ్లపాటు వనవాసానికి వెళ్తుంది. తిరిగివచ్చిన తరువాత షరతు ప్రకారం రాజ్యం తిరిగివ్వాలని కోరగా గురజాల నాగమ్మ వర్గం తరస్కరించడంతో పల్నాడులో యుద్ధం జరిగందని చరిత్రకారులు పేర్కొన్నారు

# ఏపీలో నీళ్ల రాజకీయం...



విజయవాడ, జనవరి 16, తెలుగు రాష్ట్రాల్లో ప్రతిపక్షాలు నీళ్ల రాజకీయాన్ని నమ్ముకున్నాయి. అయితే రెండు రాష్ట్రాల్లో చంద్రబాబును సాకుగా చూపి ఉద్యమాలకు శ్రీకారం చుడుతున్నాయి. చంద్రబాబుతో రాజీ పడి తెలంగాణ ప్రయోజనాలను గాలికి వదిలేసారని రేవంత్ పై మండిపడుతున్నారు గులాబీ పార్టీ నేతలు. తెలంగాణ సీఎం రేవంత్ తో రహస్య ఒప్పందం చేసుకొని ఏపీ ప్రయోజనాలను చంద్రబాబు దెబ్బతీస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడించి ఆపించానని తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. అప్పటి నుంచి రచ్చ ప్రారంభం అయ్యింది. అయితే అది ముందుగానే నిలిచిపోయిందని.. రేవంత్ చెప్పిన దాంట్లో ఎంత మాత్రం నిజం లేదని గులాబీ పార్టీ నేతలు చెబుతున్నారు. తద్వారా జగన్మోహన్ రెడ్డి హయాంలో తామే ఆ పనులు ఆపించామని వారు చెప్పుకొస్తున్నారు. అయితే ఏపీలో వైసీపీ నేతలు మాత్రం తెలంగాణతో రాజీపడి రాయలసీమకు చంద్రబాబు ద్రోహం చేస్తున్నారని ఉద్యమ బాట పట్టేందుకు సిద్ధపడుతున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించాలని జగన్ ఆలోచన చేశారు. తన పార్టీకి ఆయువుపట్టుగా భావించే రాయలసీమకు ప్రయోజనం కల్పించాలన్నది జగన్ టార్గెట్. కృష్ణా నదిపై ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి రాయలసీమతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సాగునీరు అందించాలన్నది లక్ష్యం. అయితే సరిహద్దు జలాలకు సంబంధించిన నీటి వినియోగం కాబట్టి కచ్చితంగా అనుమతులు తీసుకోవాలి. అలా అనుమతులు తీసుకున్న తర్వాత ఈ భారీ ప్రాజెక్టు పనులు ప్రారంభించాలి. కానీ జగన్మోహన్ రెడ్డి ఆ పని చేయలేదు. తద్వారా ప్రాజెక్టు పై ఆయనకు ఉన్న చిత్తశుద్ధి అర్థం అవుతోంది. అయితే అప్పటికే తెలంగాణలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. కొన్ని రకాల అభ్యంతరాలు తెలంగాణ నుంచి వచ్చాయి. ఈ నేపథ్యంలో కేంద్రం అనుమతులు ఇవ్వకపోవడంతో ఈ ప్రాజెక్టు నిలిచిపోయింది 2020లో. కేవలం ఈ ప్రాంత సెంటిమెంట్తో కూడుకున్న పని కావడంతో జగన్మోహన్ రెడ్డి ఆ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారు. అనుమతులు లేకుండా ప్రాజెక్టు కట్టడం సులువు కాదు. ఆ విషయం తెలిసి కూడా జగన్మోహన్ రెడ్డి ఆ ప్రయత్నం చేశారు అంటే దాని వెనుక ఉన్న పరమార్థం ఇట్టే తెలిసిపోతోంది.మొన్నటికి మొన్న బనకచర్ల ప్రాజెక్ట కోసం ఆలోచన చేశారు చంద్రబాబు. రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని భావించారు. కేవలం సముద్రంలో కలిసిపోతున్న నదీ జలాలను తరలించడం ద్వారా రాయలసీమలో సాగునీటి కొరత లేకుండా చేయవచ్చని భావించారు. అయితే దీనికి తెలంగాణ సమాజం నుంచి అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. అదే సమయంలో ఏపీలోని మిగతా రాజకీయ పక్షాల సహకారం కూటమి ప్రభుత్వానికి కరువైంది. కనీసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నోరు తెరవలేదు. కానీ బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణలోని కాంగ్రెస్తో పాటు గులాబీ పార్టీ నేతలు సైతం విమర్శలు చేశారు. కానీ ఏపీకి మద్దతుగా ఈ ప్రాజెక్టు కావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కనీసం కోరలేదు. అప్పట్లో కూడా రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో కనీస ప్రస్తావన లేదు. ఎప్పుడైతే తెలంగాణ సీఎం రేవంత్ చంద్రబాబు తో మాట్లాడి ఎత్తిపోతల పథకాన్ని ఆపించానని చెప్పడంతో.. దీనిని ఒక రాజకీయ అంశంగా మార్చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.మాజీమంత్రి కీలక ప్రకటన.. రాయలసీమ జల ప్రయోజనాల కోసం ఇప్పుడు వైసీపీ ఉద్యమ బాట పట్టాలని నిర్ణయించింది. అవసరం అనుకుంటే పాదయాత్ర చేస్తామని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రకటన చేశారు అంటే.. ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. తాము ప్రారంభించిన ప్రాజెక్టు నిలిచిపోవడం నిజం. వాటి అనుమతుల విషయంలో నిబంధనలు పాటించకపోవడం వాస్తవం. కానీ ఈ ప్రాజెక్టు చంద్రబాబు వల్లే నిలిచిపోయిందని చెబుతూ ఇప్పుడు వైసిపి నీళ్ల రాజకీయాలకు శ్రీకారం చుడుతుండడం మాత్రం గమనార్హం. అయితే మరోసారి ప్రజలకు ఈ విషయంలో వాస్తవాలు తెలిస్తే మాత్రం ఆ పార్టీకి ఇబ్బందికరమే.

## విశాఖలో విభిన్న వాతావరణం...

విశాఖపట్టణం, జనవరి 16, అతి పెద్ద పండుగైన సంక్రాంతి సంబరాలకు సిద్ధమవుతున్న వేళ వాతావరణం ఏపీ ప్రజలను కలవరపెడుతోంది. రాష్ట్రం ప్రస్తుతం విచిత్రమైన వాతావరణ పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఒకవైపు బంగాళాఖాతాంలో పొంచి ఉన్న తుపాను ముప్పు కోస్తా తీరాన్ని భయపెడుతుంటే, మరోవైపు ఏజెన్సీ ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో కనిష్ట ఉష్ణోగ్రతలు గజగజ వణికిస్తున్నాయి. ఈ డబుల్ ఎఫెక్ట్ ప్రజలకు సవాల్‌గా మారింది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఇప్పుడు తీవ్ర రూపం దాలుస్తోంది. వాతావరణ శాఖ తాజా నివేదికల ప్రకారం, ఈ వాయుగుండం బలపడుతూ తుపానుగా మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ వాయుగుండం పశ్చిమ- వాయువ్య దిశగా కదులుతూ శ్రీలంక వైపు ప్రయాణిస్తోంది. శుక్రవారం సాయంత్రం నాటికి ఇది శ్రీలంకలోని హంబన్‌తోట, బట్టికోల మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావం ఆంధ్రప్రదేశ్ తీరంపై ఎలా ఉండబోతుందనేది ఇప్పుడు చర్చనీయాంశమైంది. దక్షిణ కోస్తా, రాయలసీమలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అయితే ఇది తుపానుగా మారిన పక్షంలో గాలుల వేగం గంటకు 60 నుంచి 100 కిలోమీటర్ల వరకు పెరిగే ప్రమాదం ఉంది. ముఖ్యంగా ఉత్తర ఆంధ్ర, ఒడిశా, తమిళనాడు తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. అందుకే మత్స్యకారులు ఎవరూ సముద్రంలో వేటకు వెళ్లకూడదని, తీరని ప్రాంత ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సంక్రాంతి సమయంలో తుపానులు రావడం కొత్తేమీ కాదని వాతావరణ రికార్డులు చెబుతున్నాయి. 1891 నుంచి 2024 మధ్య కాలంలో సంక్రాంతి పండుగ సమయంలో సుమారు 12 సార్లు తుపానులు ఏర్పడినట్టు ప్రజలు గుర్తు చేస్తున్నారు. ఈ ఏడాది కూడా అదే తరహా వాతావరణ పరిస్థితులు కనిపిస్తుండటంతో అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలను ముమ్మరం చేశారు. పండుగ పూట వర్షాలు కురిస్తే చేతికి వచ్చిన పంట దెబ్బతినే అవకాశం ఉండటంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. తుపాను గండం ఒకవైపు ఉంటే, అల్లూరి సీతారామరాజు జిల్లాలో చలి తీవ్రత పరాకాష్టకు చేరింది. మన్యం ప్రాంతం మంచు దుప్పటిని కప్పుకుంది. ముఖ్యంగా పాడేరులో గురువారం ఉదయం కేవలం 4.1 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఇది సాధారణం కంటే చాలా తక్కువ. చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రాంతంలోని ఇతర జిల్లాల్లో కూడా పరిస్థితి ఇలాగే ఉంది. ఉదయం పది గంటల వరకు మంచు తెరలు వీడకపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. చలి తీవ్రత పెరగడంతో గిరిజన ప్రాంతాల ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడానికి భయపడుతున్నారు.

## లింకులను క్లిక్ చేస్తే బుక్ అయినట్లే-ఎమ్మిగనూరు సీఐ

ఎమ్మిగనూరు,వాట్సాప్ గ్రూపులలో 'నాకు రూ.5 వేలు వచ్చాయి. నేను నకిలీ అనుకున్నాను. మీరూ ప్రయత్నించి చూడండి. మీరు పది మందికి ఈ లింకును ఫార్వర్డ్ చేయండి' అని వచ్చే లింకులను క్లిక్ చేయవద్దని ఎమ్మిగనూరు సిఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, తదితర మాధ్యమాల నుంచి వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దని హెచ్చరించారు.

## మావోయిస్టుల డంపు స్వాధీనం

దంతేవాడ ,ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం దంతేవాడ జిల్లా లోని బర్సూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుర్సిగ్బహార్ గ్రామ అటవీ ప్రాంతంలో మావోయిస్టుల పేలుడు పదార్థాల డంపు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సర్చ్ ఆపరేషన్ లో సిఆర్పిఎఫ్, క్యూఏటీ, బీడీఎస్ బలగాలు పాల్గొన్నాయి. 10 కిలోల బరువున్న 3 పైప్ బాంబులు, 5 కిలోల బరువున్న 1 ప్రెషర్ కుక్కర్ ఐఇడి స్వాధీనంచేసుకున్నారు. బీడీఎస్ బృందం అక్కడికక్కడే అన్ని పేలుడు పదార్థాలను సురక్షితంగా నిర్వీర్యం చేసింది.

# వీటి సూప్.. సూపర్: అలోవిరాను మించిన ప్రయోజనాలు



వేడివేడి సూప్ మంచి రుచిని అందించడమే కాకుండా, శరీరానికి వెచ్చదనాన్ని, ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. ఇంటి వద్దే సూప్ తయారుచేసుకున్నప్పుడు, అందులో వాడే కూరగాయలు, మాంసం వంటి వాటి పోషక విలువలు పూర్తిగా ఉండేలా చూసుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిలో మునక్కాయ ఓ భాగం. వీటిని కూర, సాంబార్ లల్లో వేసుకోవడంతో పాటు సూప్ గా కూడా తీసుకోవచ్చు. రుచితో పాటు ఆరోగ్యానికి ఎంత మేలు కలగిస్తుందీ సూప్.మునగకాయ సూప్ తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఇందులో అధికంగా ఉండే విటమిన్ సీ, విటమిన్ ఏ రోగనిరోధక కణాలను క్రియాశీలం చేసి, శరీరం సహజ రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తాయి. దీంతో వ్యాధుల బారి నుండి రక్షణ లభిస్తుంది. మునగకాయలోని డైటరీ ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. అలాగే ప్రేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అదేవిధంగా మునగాకుల్లోని ఐరన్, మెగ్నీషియం అలసటను తగ్గించి, రోజంతా చురుకుగా ఉంచే శక్తిని అందిస్తాయి.ఇవి కాకుండా, మునగలోని యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఒత్తిడి, వృద్ధాప్య ఛాయల నుండి రక్షిస్తూ, స్పష్టమైన, కాంతివంతమైన చర్మాన్ని అందిస్తాయి. మునగలో రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేసే సమ్మేళనాలు ఉండటం ద్వారా శరీర శక్తికి, మంచి మానసిక స్థితికి దోహదపడుతుంది. కాల్షియం, ఫాస్పరస్‌లు అధికంగా ఉండటం వల్ల మునగ ఎముకలను బలోపేతం చేస్తుంది. ఇది ఎముకల ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, వాటి దృఢత్వానికి మద్దతునిస్తుంది.మునక్కాయ సూప్ తయారీకి కావాల్సిన పదార్థాలు:2 మునగకాయలు, 1 గుప్పెడు మునగ పూలు, 1 గుప్పెడు మునగాకులు, 1 చిన్న టమాటో, 1 టీస్పూన్ వెన్న, అర టీస్పూన్ జీలకర్ర, అర టీస్పూన్ పసుపు, 1 కప్పు ఉడికించిన పెసరపప్పు, రుచికి సరిపడా ఉప్పు, రుచికి సరిపడా మిరియాల పొడి.:తయారీ విధానం:ముందుగా, పెసరపప్పును శుభ్రంగా కడిగి, తగినంత ఉప్పు, మిరియాల పొడి, పసుపు కలిపి ప్రెషర్ కుక్కర్‌లో మూడు విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి.తరువాత, మునగకాయలను శుభ్రం చేసి, వేలి పొడవు ముక్కలుగా తరగాలి. వీటిని రెండు కప్పుల నీటితో ఒక పాన్‌లో వేసి మెత్తగా ఉడికించాలి. ఉడికిన మునగకాయ గుజ్జును స్పూన్‌తో తీసి పక్కన పెట్టుకోవాలి. ఈ గుజ్జును మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి.చివరగా, ఒక పాన్‌లో వెన్న వేసి వేడి అయ్యాక జీలకర్ర వేసి చిటపటలాడనివ్వాలి. ఆపై మునగ పూలు, మునగాకులు, తరిగిన టమాటో ముక్కలను వేసి మెత్తబడే వరకు వేయించాలి. ఇప్పుడు ఉడికించిన పప్పు నీటిని కలిపి మరిగించాలి.ఈ మిశ్రమం ఒకే రకంగా అయ్యే వరకు కలుపుతూ ఉడికించాలి. ఇప్పుడు మునగకాయ గుజ్జును కలిపి బాగా మిక్స్ చేయాలి. రుచికి తగ్గట్టుగా ఉప్పు, మిరియాల పొడి వేసి బాగా మరిగించిన తర్వాత వేడివేడిగా సర్వ్ చేయాలి.

# రోజూ రాత్రిళ్లు చపాతి తింటున్నారా – అయితే, ఇది తెలుసుకోవాల్సిందే...!!

ఈ మధ్య కాలంలో మారుతున్న జీవన శైలి అనారోగ్యానికి కారణం అవుతోంది. ఆహారపు అలవాట్లు కొత్త సమస్యలు తెస్తున్నాయి. ఇదే సమయంలో కొంత మంది వేగంగా తమ ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకుంటున్నారు. తమ డైట్ నుంచి రైస్‌ను తీసేసి చపాతీ తింటూ ఉంటారు. కొంతమంది ప్రతీ రోజూ రాత్రి చపాతీ తింటూ ఉంటారు. రెండు లేదా మూడు చపాతీలు తిని భోజనాన్ని ముగిస్తుంటారు. ఇలా ప్రతీ రోజూ రాత్రి చపాతీ తినటం ఎంత వరకు మేలు?.. రాత్రి పూట చపాతీ తినటం లాభమా.. నష్టమా అనే సందేహాలు ఉన్నాయి. చపాతీలు తీసుకోవటం వలన ఏం జరుగుతుందనేది నిపుణులు స్పష్టత ఇస్తున్నారు. ప్రస్తుత కాలంలో చాలా మంది ఫేస్ చేసే ప్రధాన సమస్య డయాబెటీస్. దీన్ని నియంత్రణలో ఉంచుకోవాలంటై సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. అయితే డయాబెటీస్ ఉన్నవారు నైట్ డిన్నర్‌లోకి చపాతీ, రైస్ తినే విషయంలో చాలా గందరగోళానికి గురవుతారు. చపాతీలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పరిశోధనల ప్రకారం చపాతీలు గుండె ఆరోగ్యానికి ప్రయోజన కరంగా గుర్తించారు. బరువు తగ్గడానికీ చపాతీలు మంచి ఆహారం అని నిపుణులు అంటున్నారు. రోజూ రెండు సాధారణ సైజు చపాతీలను తినడం వల్ల ఇందులో ఉండే అధిక పీచు ఎక్కువ సమయం కడుపు నిండుగా ఉండేలా చేస్తుందని వివరించారు. ఇందులోని పీచు జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి కృషి చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. మలబద్ధకం, అజీర్తి, గ్యాస్.. వంటి జీర్ణ సంబంధిత సమస్యలున్న వారు నిపుణుల సలహా మేరకు రోజూ చపాతీని ఆహారంలో భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు. మరిన్ని కనుగొనండి ఆటోమొబైల్స్ రివ్యూస్ సినిమా వార్తలు రాష్ట్ర వార్తలు సేవ రాజకీయ విశ్లేషణ వీడియో వార్తలు అదే విధంగా చపాతీని పోషకాల సమ్మేళనంగా చెబుతారు.ఇందులో బి, ఇ విటమిన్లతో పాటు క్యాల్షియం, జింక్, కాపర్, అయొడిన్, మాంగనీస్, సిలికాన్, పొటాషియం.. వంటి ఖనిజాలు పుష్కలంగా లభిస్తాయి. చపాతీల్లో ఉండే అధిక ఐరన్ స్థాయులు శరీరంలో హెమోగ్లోబిన్ స్థాయిని క్రమబద్ధీకరిస్తాయని నిపుణులు వెల్లడించారు. ఫలితంగా రక్తహీనత తలెత్తకుండా జాగ్రత్తపడచ్చని సూచిస్తున్నారు. చపాతీలో ఉండే సెలీనియం క్యాన్సర్ కారకాలు శరీరంపై దాడి చేయకుండా కాపాడుతాయని వివరించారు. కాగా, చపాతీ ఆరోగ్యానికి మంచిదే కదా అని ఎక్కువ నూనె, నెయ్యితో చేసుకోవడం వల్ల శరీరంలో అనవసర కొవ్వులు చేరతాయని నిపుణులు హెచ్చరిక చేస్తున్నారు. ముడిగోధుమలు తీసుకొని స్వయంగా పట్టించుకొని ఆ పిండితో చపాతీ చేసుకుంటే మంచిది. గోధుమపిండికి రాగి, సోయాబీన్, చిరుధాన్యాలతో చేసిన పిండిని కూడా కలుపుకొని చపాతీ తయారుచేసుకోవచ్చని చెబుతున్నారు. లేదంటే బయట దొరికే మల్టీగ్రెయిన్ పిండిని వాడుకోవాలని సూచిస్తున్నారు. కాగా, చపాతీలను పరిమితంగా తీసుకున్న వరకు సమస్య ఉండదని.. దాటితే మాత్రం సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని చెబుతున్నారు.




# షుగర్ కంట్రోల్ లో లేకుంటే చర్మంపై ఈ సంకేతాలు.. జాగ్రత్త



డయాబెటిస్ మన జీవితాన్ని డేంజర్ జోన్ లోకి నెడుతుంది. ఇప్పుడు సమాజంలో జీవన విధానం కారణంగా చాలామంది షుగర్ బాధితులుగా మారుతున్నారు. రక్తంలో అధిక చక్కెర (హై బ్లడ్ షుగర్) సమస్య శరీరంలో ముందుగానే కొన్ని హెచ్చరిక సంకేతాలను ఇస్తుంది. నియంత్రణలేని మధుమేహం మెడ, ముఖం, పాదాలు వంటి భాగాలపై స్పష్టమైన ప్రభావాన్ని చూపుతుంది. డయాబెటిన్ కంట్రోల్ లో లేకుంటే చర్మ ఆరోగ్య భంగం రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పుడు మనకు తెలీకుండానే చిన్న రక్తనాళాలు, నరాలకు నష్టం జరుగుతుంది. ఈ నష్టం మొదటగా చర్మం పై పొరలపై కనిపిస్తుంది. చర్మ సమస్యలు డయాబెటిస్ కంట్రోల్ లో లేకుంటే వచ్చే అవకాశం ఉంది. భారతదేశంలో వేడి, తేమ కారణంగా ఈ సమస్య మరింత తీవ్రంగా మారే అవకాశం ఉంటుంది. కుటుంబ చరిత్ర ఉన్నవారు లేదా స్థూలకాయం ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మరిన్ని కనుగొనండి చక్కెర పగిలిపోయిన చర్మం.. కంట్రోల్ లో లేని డయాబెటిస్ సంకేతం డయాబెటిస్ కంట్రోల్ లో లేకుంటే పొడిబారిన చర్మం ఒక సమస్యగా మారుతుంది. ముఖ్యంగా కాళ్లు, చేతులు, మోచేతులు గరుకుగా మారి దురద పెరుగుతుంది. చర్మం పగుళ్లు రావడం కూడా సాధారణంగా జరుగుతుంది. అధిక చక్కెర శరీర కణజాలాల నుంచి ద్రవాన్ని లాగడం వల్ల ఈ సమస్య ఉత్పన్నమవుతుంది. మాయిశ్చరైజర్ వాడినా ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమే అవుతుంది. మెడతో పాటు ఆ భాగాలలో నల్లని మచ్చలు మెడ, చంకలు, గజ్జల వద్ద నలుపు రంగు, నల్లని మచ్చలు కనిపిస్తే అది 'అకాంథోసిస్ నైగ్రికన్స్' కావచ్చు. ఇది ఇన్సులిన్ నిరోధకతకు ప్రధాన సూచన. చాలామంది మొదట మెడ మడతల వద్ద ఈ మార్పును గమనిస్తారు. నెమ్మదిగా మానని గాయాలు మరో ప్రమాదకర సంకేతం. పాదాలపై చిన్న గాయాలు, కోతలు వారాల తరబడి మానకపోతే వెంటనే పరీక్షలు చేయించుకోవాలి. అలాగే తరచూ స్కిన్, ఫంగల్ లేదా బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్లు రావడం కూడా అధిక చక్కెర స్థాయిలను సూచిస్తుంది. ! చిన్న చర్మ మార్పులు కనిపించినా నిర్లక్ష్యం చెయ్యొద్దు కొంతమందికి కాళ్ల దిగువ భాగంలో లేత గోధుమ రంగు గుండ్రని మచ్చలు) కనిపిస్తాయి. ఇవి నొప్పి లేకపోయినా రక్తనాళాల నష్టానికి సూచికలు.వైద్యులు ఇంట్లోనే పాదాలు, మెడ రంగు, కొత్త దద్దుర్లను, మచ్చలను తరచూ గమనించాలని సూచిస్తున్నారు. రెండు వారాలకు మించి మార్పులు కొనసాగితే నిర్లక్ష్యం చెయ్యకుండా వైద్యులను సంప్రదించాలి.

# మద్యం రెగ్యులర్ గా తీసుకుంటే పిల్లలు పుట్టటం కష్టమేనా, నిజమెంత..!?




మద్యపానం ఆరోగ్యానికి హానికరం. అయినా, మద్యం అమ్మకాలు మాత్రం ఎక్కడా తగ్గటం లేదు. పండుగలు.. ప్రత్యేక సందర్భాల్లో మద్యం వినియోగం మరింతగా పెరుగుతోంది. పెరుగుతున్న మద్యం వినియోగం తో అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ఒత్తిడి వచ్చినా.. పార్టీలు చేసుకోవాలన్నా మద్యం మార్గంగా మారింది. మద్యం తీసుకోవటం ద్వారా వచ్చే అనారోగ్య సమస్యల్లో ఇప్పుడు సంతానోత్పత్తి పైన ప్రభావం ఈ మధ్య కాలంలో పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. ఇందు కోసం చికిత్స తీసుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. మద్యపానం రెగ్యులర్ గా తీసుకునే వారిలో వస్తున్న ఆరోగ్య సమస్యల పైన తాజాగా పలు రిపోర్ట్స్ కీలక అంశాలను వెల్లడించాయి. మద్యపానంతో పాటుగా మారుతున్న జీవనశైలి.. ఆహారపు అలవాట్లు ఆరోగ్య పరంగా సమస్యలకు కారణం అవుతున్నాయి. ఇటీవల యువత లేట్ నైట్ పార్టీలకు బాగా అలవాటుపడింది. పార్టీలు అర్ధరాత్రి ప్రారంభమై, తెల్లవారుజామున 2-3 గంటల వరకు కొనసాగుతున్నాయి. ఇది మెదడులో ఒత్తిడిని గణనీయంగా పెంచుతుంది. చాలామంది వీటిని రిలాక్సేషన్ అని భావించినప్పటికీ.. ఒక హానికరం అలవాటుగా మారి అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఇదే సమయంలో తాజాగా అమెరికాకు చెందిన పరిశోధకులు చేసిన అధ్యయనం లో రెగ్యులర్ గా మద్యం తీసుకున్న వారిలో సంతాన సమస్య గుర్తించినట్లు నివేదికలో వెల్లడించారు. పరిమితి మంచి మద్యపానం ద్వారా సమస్య ఏర్పడినట్లుగా గుర్తించారు. అమెరికాకు చెందిన పరిశోధకులు 400 మందికి పైగా అభ్యర్థులను ఎంచుకున్నారు. దాదాపు 18 నెలలపాటు వీరిని తమ దినచర్య నమోదు చేయమని సూచించారు. కొద్దిపాటి మద్యం కూడా వీరి సంతాన సాఫల్యం మీద ప్రభావం చూపినట్లు తేల్చారు. తానోత్పత్తి సమస్యలు కేవలం మద్ పానంపై మాత్రమే ఆధారపడి ఉండవని.. వ్యక్తుల సాధారణ ఆరోగ్యం, రోగనిరోధక శక్తి, శరీరంలో పోషకాహార విలువలు, విటమిన్ లోపాలు లాంటి అనేక అంశాలు సంతాన రేటును ప్రభావితం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అదే విధంగా ఇతర దీర్ఘకాలిక వ్యాధులు కూడా సంతాన ఉత్పత్తిని దెబ్బ తీసే అవకాశం ఉందని విశ్లేషించారు.

# ముల్లంగి.. మీ ఆరోగ్యానికి దిక్సూచి

ఆధునిక జీవనశైలి, బిజీ దినచర్యలు, ప్రాసెస్ చేసిన ఆహారం, ఒత్తిడి వంటివాటితో ఫ్యాటీ లివర్ సమస్య విస్తృతమవుతోంది. చాలా మందికి సాధారణ పరీక్షల వరకు కాలేయ సమస్య తెలియడం లేదు. వైద్య సహాయంతో పాటు, రోజువారీ ఆహారంలో చేసే తేలికపాటి మార్పులు కాలేయ ఆరోగ్యం మెరుగుపడటానికి సహాయపడతాయి. అటువంటి ఆహారాలలో ముల్లంగి ఒకటి. దీన్ని కాలేయానికి సూపర్ హీరోగా అభివర్ణిస్తుంటారు నిపుణులు. కాలేయం నుండి విష పదార్థాలను బయటకు పంపడానికి, ఆరోగ్యంగా ఉంచడానికీ ముల్లంగి తోడ్పడుతుంది. డిటాక్సిఫై చేయగలుగుతుంది. ఇందులో ఉండే గ్లూకోసినోలేట్, ఐసోథియోసైనేట్ వంటి సమ్మేళనాలు యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి, ఇవి కాలేయ పనితీరు మెరుగుపర్చుతాయి. రోజువారీ ఒత్తిడిని ఎదుర్కొంటోన్న వారికి ఇది చాలా ఉపయోగపడుతుంది. ముల్లంగిలో విటమిన్ సీ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుండి కలిగే నష్టాన్ని ఎదుర్కొని, కాలేయ వాపును నిరోధిస్తాయి. మరిన్ని కనుగొనండి ముల్లంగిని ముల్లంగి ఆరోగ్యంగా ఆరోగ్య ఆరోగ్యానికి జీవనశైలి విటమిన్లు ఆరోగ్యం ముల్లంగి పైత్యాన్ని తగ్గించగలదు. అలాగే కొవ్వును సమర్థవంతంగా జీర్ణం చేసుకోవడానికి సహాయపడుతుంది. ఇందులో ఉండే గ్లూకోసినోలేట్లు శరీర వాపును తగ్గించడంలో సహాయపడతాయి, ఫ్యాటీ లివర్ సమస్యలను తీవ్రతరం చేసే కారకాలతో పోరాడతాయి. దీన్ని రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా అధిక బరువును సైతం నివారించుకోవచ్చు. ఉదయం ముల్లంగి నీరు లేదా ఖాళీ కడుపుతో రసం తీసుకోవడం, సలాడ్‌లలో పచ్చి ముల్లంగిని మిక్స్ చేయడం, భోజనంలో ఓ భాగంగా తీసుకోవడం వల్ల శరీరంలో ఉండే వ్యర్థాలను నిర్మూలించినట్టవుతుంది. ముల్లంగిలో అధిక పోషకాలు ఉండటం వల్ల దీనికి యాంటీడయాబెటిక్, యాంటీక్యాన్సర్ వంటి నిర్దుష్ట ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఎక్కువగా ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్ల లభ్యతకు ఇది ప్రధాన వనరు. దీనిని మితంగా తీసుకోవడం ముఖ్యం. అధిక వినియోగం కొన్ని దుష్ప్రభావాలకు దారితీయవచ్చు. గర్భిణులు పచ్చి ముల్లంగిని తీసుకోకుండా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.



# స్పోర్ట్స్ న్యూస్

## మృత్యువుతో పోరాడుతున్న స్టార్ పేసర్.. పరిస్థితి విషమం!



ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ జట్టులో ఒకప్పుడు నిప్పులు చెరిగే బంతులతో బ్యాటర్లను వణికించిన మాజీ ఫాస్ట్ బౌలర్ షాపూర్ జద్రాన్ ప్రస్తుతం ఆస్పత్రిలో అత్యంత విషమ పరిస్థితిలో ఉన్నాడు. ఆయన తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు.ఆఫ్ఘన్ క్రికెట్ వర్గాల సమాచారం ప్రకారం.. షాపూర్ జద్రాన్ శరీరంలో తెల్ల రక్తకణాల స్థాయి ప్రమాదకరంగా పడిపోయింది. దీనివల్ల ఆయన ఆరోగ్యం క్షీణించి ప్రస్తుతం ప్రాణాపాయ స్థితికి చేరుకుంది. ఆయన సోదరుడు సోషల్ మీడియాలో షాపూర్ ఫోటోలను షేర్ చేస్తూ, ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థించమని అభిమానులను కోరారు. షాపూర్ జద్రాన్ అనారోగ్యంపై పాకిస్థాన్ మాజీ క్రికెటర్ రషీద్ లతీఫ్ స్పందిస్తూ.. "షాపూర్ ఎప్పుడూ మైదానంలో సింహంలా పోరాడేవాడు. ఆయన త్వరగా కోలుకోవాలని మనమంతా ప్రార్థిద్దాం" అని పేర్కొన్నారు. రషీద్ ఖాన్, మహమ్మద్ నబీ వంటి సహచర ఆటగాళ్లు కూడా షాపూర్ ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేస్తూ ట్వీట్లు చేశారు.ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ ఎదుగుదలలో షాపూర్ పాత్ర మరువలేనిది. 2015 ప్రపంచకప్‌లో స్కాట్లాండ్‌పై ఆయన సాధించిన విజయం ఆఫ్ఘన్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. షాపూర్ జద్రాన్ మొత్తం 80 అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఆఫ్ఘనిస్తాన్‌కు ప్రాతినిధ్యం వహించారు. వన్డే కెరీర్లో 44 వన్డేల్లో 44 వికెట్లు తీశారు. అత్యుత్తమ ప్రదర్శన 24 పరుగులిచ్చి 4 వికెట్లు. టీ20 కెరీర్లో 36 మ్యాచ్‌ల్లో 27 వికెట్లు పడగొట్టారు.పొడవాటి జుట్టుతో, వేగవంతమైన రనప్‌తో బౌలింగ్ చేసే షాపూర్ ఆఫ్ఘన్ క్రికెట్ తొలి తరం సూపర్ స్టార్లలో ఒకరు. ఆఫ్ఘనిస్తాన్‌లో క్రికెట్ ప్రాచుర్యం పొందడానికి పునాదులు వేసిన ఆటగాళ్లలో షాపూర్ ఒకరు. ఆయన త్వరగా కోలుకుని తిరిగి రావాలని ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు కోరుకుంటున్నారు.

## రోహిత్ కెప్టెన్సీ పోవడం వెనుక భారీ కుట్ర!.. అసలు గుట్టు విప్పిన మాజీ క్రికెటర్!!

భారత క్రికెట్ జట్టులో మరోసారి కెప్టెన్సీ వివాదం రాజుకుంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని భారత్ కు అందించినప్పటికీ.. రోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తొలగించడం ఇప్పుడు తీవ్ర చర్చకు దారితీసింది. అయితే చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ తీసుకున్న ఈ కఠిన నిర్ణయం వెనుక హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ప్రభావం ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ ఈ నిర్ణయంపై ఘాటుగా స్పందించారు. అజిత్ అగార్కర్ బలమైన వ్యక్తిత్వం ఉన్న స్టార్ అయినప్పటికీ, ఈ విషయంలో గంభీర్ ఇన్‌పుట్స్ ఖచ్చితంగా ఉండి ఉంటాయని ఆయన అభిప్రాయపడ్డారు."చీఫ్ సెలెక్టర్ ఈ నిర్ణయం ప్రకటించినప్పటికీ, కోచ్ ప్రమేయం లేకుండా ఇలాంటి పెద్ద నిర్ణయాలు జరగవు. ఒకరి భుజంపై తుపాకీ పెట్టి మరొకరు కాల్చినట్లుగా ఈ వ్యవహారం కనిపిస్తోంది. టీ20 ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన కెప్టెన్‌ను మార్చడం వెనుక క్రికెట్ లాజిక్ ఏముందో నాకు అర్థం కావడం లేదు" అని మనోజ్ తివారీ వ్యాఖ్యానించారు.2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్‌ను కొత్త కెప్టెన్‌గా సెలెక్షన్ కమిటీ నియమించింది. రోహిత్ వయస్సు (38 ఏళ్లు) దృష్ట్యా అతను తదుపరి ప్రపంచకప్ ఆడకపోవచ్చనే అనుమానంతో ఈ మార్పు చేశారని సమాచారం. అయితే రోహిత్ ఫిట్‌నెస్, ప్రస్తుత ఫామ్ చూస్తుంటే అతను మరో ప్రపంచకప్ ఆడే సత్తా ఉన్నవాడని, అతనిని తొలగించడం గౌరవప్రదం కాదని అభిమానులు భావిస్తున్నారు.రోహిత్ శర్మ స్వచ్ఛందంగా తప్పుకోలేదని, సెలెక్షన్ కమిటీయే అతడిని తొలగించిందని స్పష్టమవుతోంది. "మూడు డబుల్ సెంచరీలు బాదిన, జట్టు కోసం నిస్వార్థంగా ఆడే ఆటగాడి సామర్థ్యాన్ని శంకించడం తప్పు. ఈ నిర్ణయం నాకు చాలా బాధ కలిగించింది" అని మనోజ్ తివారీ పేర్కొన్నారు. మేనేజ్‌మెంట్‌లో అస్థిరత కారణంగా తనకు వన్డేలు చూడాలనే ఆసక్తి కూడా తగ్గిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.భారత క్రికెట్ చరిత్రలో అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో ఒకరైన రోహిత్ శర్మను ఇలా అర్థాంతరంగా తొలగించడం ఇప్పుడు గంభీర్-అగార్కర్ ద్వయంపై విమర్శలకు దారితీస్తోంది. గిల్ సారథ్యంలో టీమిండియా 2027 లక్ష్యాన్ని ఎలా చేరుకుంటుందో వేచి చూడాలి.



## ఇప్పుడైనా అతనికి అవకాశం ఇవ్వండి: అశ్విన్

న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో తొలి రెండు మ్యాచ్‌లకు దూరంగా ఉంచిన టీమిండియా స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌ను ఆఖరి మ్యాచ్‌లోనైనా ఆడించాలని మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. హర్షిత్ రాణా, ప్రసిధ్ కృష్ణకు మ్యాచ్ ప్రాక్టీస్ అవసరమని అభిప్రాయం వ్యక్తం చేశాడు. ఈ సిరీస్‌లో ఇరు జట్లు చెరో మ్యాచ్ గెలిచాయి. మూడో వన్డే ఆదివారం ఇండోర్ వేదికగా జరగనుంది.ఈ మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించాలని అశ్విన్ సూచించాడు. 'బౌలర్ల మధ్య తీవ్ర పోటీ ఉంది. ప్రసిధ్ కృష్ణ, హర్షిత్ రాణాకు మ్యాచ్ ప్రాక్టీస్ అవసరం. సౌతాఫ్రికాతో మ్యాచుల్లో అయితే హిట్ ది డెక్ బౌలర్ అవసరం. అయితే న్యూజిలాండ్‌తో ఆ ఫార్ములా వర్కౌట్ కాదు. అందుకే అర్ష్‌దీప్ సింగ్‌ను తుది జట్టులో ఆడించాలి.అతను ఇప్పటికే ఎంతో చేశాడు. కానీ ఇప్పటికీ అతను జట్టులో స్థానం కోసం పోరాడుతున్నాడు. ఇలా ప్రతిసారీ బౌలర్ల విషయంలోనూ జరుగుతోంది. బ్యాటర్ల విషయంలో మాత్రం కాదు. నేను అర్ష్‌దీప్ సింగ్‌కు ఎందుకు మద్దతుగా నిలుస్తున్నానంటే.. అతని చేతికి బంతి ఇచ్చిన ప్రతీసారి అద్భుత ప్రదర్శన చేస్తున్నాడు. అందుకే అతనికి తుది జట్టులో చోటు కల్పించాలని కోరుతున్నా. అతనికి ఆ అర్హత ఉంది. తొలి రెండు వన్డేల్లో అర్ష్‌దీప్ సింగ్‌ను ఎందుకు తప్పించారు. అది అతని ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయదా?'అని అశ్విన్ ప్రశ్నించాడు.మహమ్మద్ సిరాజ్ కోసం అర్ష్‌దీప్ సింగ్‌ను తుది జట్టులోకి తీసుకోలేదని టీమిండియా వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ వివరణ ఇచ్చాడు. రొటేషన్ పాలసీలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు.



## రోహిత్ కంటే కోహ్లీనే అత్యుత్తమ బ్యాటర్: కైఫ్

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ ప్రశంసల జల్లు కురిపించాడు. మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ కంటే కోహ్లీనే అత్యుత్తమ బ్యాటర్ అని తెలిపాడు. ముఖ్యంగా వన్డే ఫార్మాట్‌లో కోహ్లీకి తిరుగులేదని చెప్పాడు. అతని గణంకాలను చూస్తేనే ఈ విషయం స్పష్టమవుతుందన్నాడు. అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన రోహిత్, కోహ్లీ.. కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్న సంగతి తెలిసిందే. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా ఈ ఇద్దరూ ఈ ఫార్మాట్‌లో కొనసాగుతున్నారు. వన్డే ప్రపంచకప్ అందించి సగర్వంగా ఆటకు వీడ్కోలు పలకాలని భావిస్తున్నారు.రోహిత్ శర్మ దూకుడుకు పెట్టింది పేరైతే.. విరాట్ కోహ్లీ నిలకడకు నిలువెత్తు నిదర్శనం. అయితే వన్డే ఫార్మాట్‌లో రోహిత్ కంటే విరాట్ కోహ్లీ ఎప్పటికీ ఓ అడుగు ముందుంటాడని కైఫ్ తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా పేర్కొన్నాడు.'విరాట్ కోహ్లీ తనకు లభించిన ఆరంభాలను పెద్ద స్కోర్లుగా మారుస్తాడు. అతను ఒకవేళ 30, 40 పరుగులు సాధించాడంటే చివరి వరకు క్రీజులో పాతుకుపోయి మ్యాచ్‌ను గెలిపిస్తాడు. అతను ఫామ్‌లో ఉంటే నిలకడగా పరుగులు చేస్తాడు. ఈ కారణంగానే విరాట్ కోహ్లీ వన్డేల్లో ఎప్పటికీ రోహిత్ శర్మ కంటే ఓ అడుగు ముందుంటాడు.'అని కైఫ్ చెప్పుకొచ్చాడు.రోహిత్ శర్మ తన వన్డే కెరీర్‌లో ఇప్పటి వరకు 281 మ్యాచ్‌లు ఆడి 49 యావరేజ్‌తో 11566 పరుగులు చేశాడు. ఇందులో 33 సెంచరీలతో పాటు 61 హాఫ్ సెంచరీలున్నాయి. అయితే మరే బ్యాటర్‌కు సాధ్యం కానీ 3 డబుల్ సెంచరీలను రోహిత్ నమోదు చేశాడు. విరాట్ కోహ్లీ 310 వన్డే మ్యాచ్‌ల్లో 58.45 సగటుతో 14673 పరుగులు చేశాడు. ఇందులో 53 సెంచరీలతో పాటు 77 హాఫ్ సెంచరీలున్నాయి.తాజాగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న సిరీస్‌లో విరాట్ కోహ్లీ తొలి వన్డేలో 93 పరుగులతో రాణించాడు. రెండో వన్డేలో మాత్రం 23 పరుగులతో విఫలమయ్యాడు. రోహిత్ శర్మ రెండు మ్యాచ్‌ల్లో చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. మూడు వన్డేల సిరీస్‌లో ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి.






## భారత ఇన్నింగ్స్‌కు వర్షం అంతరాయం.. స్కోర్ ఎంతంటే..?



పురుషుల అండర్ -19 ప్రపంచకప్‌లో భారత జట్టు తొలి మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించింది. యూఎస్ఏను 107 పరుగులకే ఆలౌట్ చేసిన టీమిండియా దూకుడుగా ఇన్నింగ్స్ ఆరంభించింది. కానీ, నాలుగు ఓవర్లు పూర్తి కాగానే వాన మొదలైంది. దాంతో.. అంపైర్లు ఆటను నిలిపివేశారు. వర్షం పడే సరికి భారత్ స్కోర్.. 21-1.అండర్ -19 వరల్డ్‌కప్‌లో విజయం దిశగా సాగుతున్న భారత జట్టు ఇన్నింగ్స్‌కు వరుణుడు అడ్డుపడ్డాడు. బులవాయాలోని స్పోర్ట్స్ క్లబ్‌లో యూఎస్ఏను 107కే ఆలౌట్ చేసిన టీమిండియా.. ధనాధన్ ఆటతో ఇన్నింగ్స్ ఆరంభించింది. అయితే.. ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ(2) నిరాశపరచగా.. వేదాంత్ త్రివేది(నాటౌట్), కెప్టెన్ అయుష్ మాత్రే(15 నాటౌట్)లు విధ్వంసక బ్యాటింగ్‌తో యూఎస్ బౌలర్లను బెంబేలెత్తించారు. నాలుగో ఓవర్ పూర్తయిందో లేదో వీరి జోరుకు బ్రేక్ ఇస్తూ వరుణుడు స్టేడియాన్ని ముంచెత్తాడు. దాంతో.. అంపైర్లు ఆటను నిలిపివేయగా.. మైదాన సిబ్బంది పరుగున వచ్చి పిచ్‌ను ప్లాస్టిక్ కవర్లతో కప్పేశారు.

## కొంపముంచిన 'ఇండియన్ ఏజెంట్' కామెంట్.. బంగ్లాదేశ్ బోర్డులోని కీలక అధికారిపై వేటు..!






భారత్‌లో టీ20 ప్రపంచకప్ ఆడాలా వద్దా అనే విషయమై బంగ్లాదేశ్ క్రికెట్‌లో రేగుతున్నదుమారం చివరికి కీలక నిర్ణయానికి తీసింది. మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్‌ను 'ఇండియన్ ఏజెంట్' అని పేర్కొన్న బంగ్లా బోర్డు ఆర్థిక కమిటీ అధ్యక్షుడిపై వేటు పడింది. విధ్వంసక ఓపెనర్‌గా, సమర్థుడైన నాయకుడిగా జట్టును నడిపించిన తమీమ్‌పై తీవ్రమైన ఆరోపణలు చేసిన నజ్ముల్ ఇస్లామ్ అమిద్‌ను బంగ్లాదేశ్ బోర్డు పదవి నుంచి తప్పించింది.ఐపీఎల్ నుంచి బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను తప్పించడంపై బంగ్లాదేవ్ క్రికెట్ బోర్డు నిరసన వ్యక్తం చేసింది. అంతేకాదు టీ20 ప్రపంచకప్ కోసం తమ జట్టును ఇండియాకు పంపమని ఐసీసీకి లేఖ రాయడంతో ఇరుబోర్డుల మధ్య దూరం మరింత పెరిగింది.ఈ నేపథ్యంలో బంగ్లా బోర్డు ఆర్థిక కమిటీ ఛైర్మన్ నజ్ముల్ ఇస్లాం మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్ (ను 'ఇండియన్ ఏజెంట్'అని పేర్కొంటూ ఫేస్‌బుక్ పోస్ట్ పెట్టాడు. నజ్ముల్ కామెంట్‌ను మాజీ ఆటగాళ్లు తీవ్రంగా ఖండించారు. అతడిని పదవి నుంచి తొలగిస్తేనే బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో ఆడుతామని భీష్మించారు. క్రికెటర్ల ఒత్తిడితో దిగివచ్చిన బంగ్లా బోర్డు గురువారం నజ్ముల్‌పై వేటు వేసింది.ఈమధ్యే ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌లో జెర్సీ, ట్రోఫీ ఆవిష్కరణలో పాల్గొన్న తమీమ్ మాట్లాడుతూ.. 'ఐపీఎల్ నుంచి ముస్తాఫిజుర్‌ను తప్పించడం దురదృష్టకరం. అందులో ఏ సందేహమూ లేదు. నేను ఒకవేళ బోర్డులో ఉండిఉంటే మనదేశ భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకునేవాడిని. అప్పటికప్పుడు ఆవేశంగా స్పందించడం సమస్యను జటిలం చేస్తుంది.గుర్తుంచుకోవాల్సిన విషయం ఏంటంటే చాలా సమస్యలు చర్చలతో పరిష్కారమవుతాయి. నేనైతే ప్రపంచ క్రికెట్‌లో మనజట్టు స్థాయిని ఆలోచించి నిర్ణయానికి వచ్చేవాడిని. ఈరోజు మన తీర్మానంతో బంగ్లా జట్టు పదేళ్లు వెనక్కి వెళ్లే అవకాశముంది. మన బోర్డుకు ఐసీసీ నుంచే 90 నుంచి 95 శాతం ఆదాయం వస్తోంది. అయితే.. అందిలానే నాకు కూడా బంగ్లా క్రికెట్‌కు శ్రేయస్సే తొలి ప్రాధాన్యం' అని తమీమ్ పేర్కొన్నాడు.

## ఐదు వికెట్లతో చెలరేగిన హెనిల్.. టీమిండియాను ఊరిస్తున్న టార్గెట్..!

అండర్ -19 వరల్డ్‌కప్ తొలి మ్యాచ్‌లో భారత బౌలర్లు రెచ్చిపోయారు. పసికూన యూఎస్ఏ బ్యాటర్లను వణికిస్తూ వికెట్ల వేట కొనసాగించారు. పేసర్ హెనిల్ పటేల్(5-16) ప్రత్యర్థి టాపార్డర్‌ను కకావికలం చేస్తూ ఐదు వికెట్లతో రెచ్చిపోయాడు. మిగతావారు సైతం ఓ చేయి వేయగా.. ప్రత్యర్థి జట్టు 35.2 ఓవర్లలోనే 110 పరుగులకే పరిమితమైంది. స్వల్ప లక్ష్యాన్ని తక్కువ ఓవర్లలోనే అందుకుంటే టీమిండియా భారీ విజయం నమోదు చేయడం పక్కా.జింబాబ్వేలోని బులవయాలో మొదలైన అండర్-19 ప్రపంచకప్‌లో భారత జట్టు ఘన విజయం కొట్టేలా ఉంది. టాస్ గెలిచి యూఎస్ఏను బ్యాటింగ్‌కు ఆహ్వానించిన ఆయుష్ మాత్రే నిర్ణయానికి న్యాయం చేశారు బౌలర్లు. ముఖ్యంగా హెనిల్ పటేల్(5-16) సంచలన స్పెల్‌లో యూఎస్ బ్యాటర్లను బోల్తా కొట్టించాడు.హెనిల్ విజృంభణతో 39కే ఐదు వికెట్లు పడడంతో ప్రత్యర్థి కోలుకోలేదు. విధ్వంసక బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ(1-2) సైతం బంతితో రాణించాడు. చివరి బ్యాటర్‌ను ఔట్ చేయడంతో యూఎస్ ఏ 35.2 ఓవర్లలో 107 పరుగులకే ఆలౌటయ్యింది. అమెరికా జట్టులో నితిశ్ సుదిని 36 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.










# సీక్వెల్ సినిమాలో పాటలకే అంత టైమా?

ఈ మధ్య సినిమాల్లో తప్పదు అంటే తప్ప పాటల్ని భాగం చేయడం లేదు. సినిమా ఫ్లో కు పాటలు పంటి కింద రాయిలా మారుతున్నాయని భావించి వీలైనన్ని తక్కువ సాంగ్స్ తోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. అందులో భాగంగానే షూటింగ్ కూడా చేసిన సాంగ్స్ ను మేకర్స్ ఎడిటింగ్ లో సినిమా నుంచి తీసేస్తున్నారు. ఈ మధ్య చాలా సినిమాలు ఈ రూట్ లోనే వెళ్తున్నాయి. సినిమాల్లో పాటలు లేకపోతే రన్ టైమ్ కూడా చాలా కలిసొస్తుందని, అనవసరంగా సాంగ్స్ ఎందుకని చాలా మంది ఆడియన్స్ ఫీలవుతూ ఉంటారు. కానీ త్వరలో రాబోతున్న ఓ బాలీవుడ్ సినిమాలో ఏకంగా ఒకటికి తొమ్మిది పాటలుండటం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. జనవరిలో రిలీజ్ కానున్న అతి పెద్ద సినిమాల్లో బోర్డర్2 కూడా ఒకటి. సన్నీ డియోల్, వరుణ్ ధావన్, దిల్జిత్ దోసాంజ్, అహాన్ శెట్టి ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా బోర్డర్2 రిలీజ్ దేశభక్తి నేపథ్యంలో తెరకెక్కిన బోర్డర్2 రిపబ్లిక్ డే సందర్భంగా రిలీజవుతోంది. బోర్డర్ మూవీకి సీక్వెల్ గా వస్తున్న సినిమా కావడంతో ఆడియన్స్ లో ఈ సినిమాపై మంచి ఆసక్తి నెలకొంది. తాజాగా మేకర్స్ ఈ సినిమా ఆల్బమ్ ను రిలీజ్ చేశారు. బోర్డర్2 ఆల్బమ్ రన్ టైమ్ మొత్తం 50 నిమిషాలకు పైగానే ఉండటం చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. బోర్డర్2లో 9 పాటలు సినిమాలో 9 పాటలుండటం సోషల్ మీడియాలో పెద్ద డిస్కషన్ గా మారింది. అయితే బోర్డర్2 ఆల్బమ్ పై ఆడియన్స్ నుంచి మిక్డ్స్ రెస్పాన్స్ వస్తోంది. ఈ 9 పాటల్లో కొన్ని బావున్నాయని కొందరు ప్రశంసిస్తుంటే, మరికొందరు యావరేజ్ అని, ఇంకొందరు బోర్డర్2



లాంటి భారీ సినిమాకు ఇంకా మంచి మ్యూజిక్ ఉంటే బావుండేదని తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.పాటలకే 50 నిమిషాలు బోర్డర్2 సినిమా 3 గంటల 20 నిమిషాలుండని ఇన్ సైడ్ టాక్. ఈ రన్ టైమ్ లో సుమారు 50 నిమిషాలు పాటలకే పోతే మిగిలిన రన్ టైమ్ సినిమాకు సరిపోతుందా అని కొందరు ప్రశ్నిస్తున్నారు. అయితే ఆడియన్స్ బోర్డర్2 ఆల్బమ్ లోని సాంగ్స్ కు ఎమోషనల్ గా కనెక్ట్ అయితే ఆ ఎమోషనే వారికి సినిమాపై మరింత ఆసక్తిని కలిగిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒకవేళ మ్యూజిక్ ఎలాంటి ఇంపాక్ట్ చేయలేకపోతే త్వరలో రానున్న ట్రైలర్ పైనే ఆ భారం కూడా పడనుంది. ఏదేమైనా ఏకంగా 9 పాటలున్నాయని రివీల్ అవడంతో బోర్డర్2 వార్తల్లోకెక్కి ఊహించని విధంగా వార్తల్లో నిలిచింది.

# శర్వాతో మొదలైంది..దీన్ని కాపాడుకుంటారా?




టాలీవుడ్‌లో ఎవరికి ఎప్పుడు విజయం వరిస్తుందో ఎవరూ చెప్పలేరు. టైమ్, అదృష్టం కలిసి వస్తే తప్ప ఇక్కడ సక్సెస్‌లు రావు. ఓ నటుడికి ఎంత టాలెంట్ ఉన్నా.. డైరెక్టర్‌కి ఎంత విజన్ ఉన్నా.. ప్రొడ్యూసర్‌కు ఎంత ఖర్చు పెట్టగల సత్తా ఉన్నా టైమ్, అదృష్టం..దానికి తగ్గ స్టోరీ కుదిరితే తప్ప హిట్టు పడదు. అలా పడిందా? దాన్ని కాపాడుకుంటూ ముందుకెళ్లడం మరో టాస్క్. ఇండస్ట్రీలో ఈ టాస్క్‌ని కొంత మంది నిర్మాతలు మాత్రమే విజయవంతంగా పూర్తి చేస్తున్నారు. వరుస హిట్‌లని తమ ఖాతాలో వేసుకుంటున్నారు. కొంత మంది మాత్రం వరుస ఫ్లాపుల్ని ఎదుర్కొంటూ పీకల్లోతు నష్టాలని చవి చూస్తున్నారు. గత కొంత కాలంగా ఇదే పరిస్థితిని ఎదుర్కొంటూ వస్తోంది ఏకే ఎంటర్ టైన్‌మెంట్స్ సంస్థ. దాదాపు ఐదేళ్ల క్రితం సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కించిన 'సరిలేరు నీకెవ్వరు'మూవీతో బ్లాక్ బస్టర్ హిట్‌ని తన ఖాతాలో వేసుకుంది. 2020 సంక్రాంతికి విడుదలైన ఈ మూవీ భారీ విజయాన్ని సొంతం చేసుకోవడమే కాకుండా బాక్సాఫీస్ వద్ద మహేష్ సినిమాల్లో అత్యధిక వసూళ్లని రాబట్టింది.దీని తరువాత ఈ సంస్థ ఐదు సినిమాలు నిర్మించింది. అందులో ఒక్కటంటే ఒక్కటి కూడా సక్సెస్‌ని అందించలేదు సరికదా లాభాల్ని కూడా అందించలేకపోయాయి. సిద్ధార్ధ్, శర్వానంద్‌ల కలయికలో చేసిన 'మహా సముద్రం' ఫ్లాప్ అనిపించుకుని నష్టాలని తెచ్చి పెట్టింది. ఇక అఖిల్‌తో చేసిన 'ఏజెంట్' గురించి ఎంత చెప్పినా తక్కువే. వండిన కథ ఒకటి తీసిని సినిమా ఒకటి అన్నట్టుగా మారింది ఈ సినిమా పరిస్థితి. మమ్ముట్టిని కీలక పాత్ర కోసం తీసుకొచ్చి ఆయనని డమ్మీని చేశారు. దీంతో కథ మొత్తం కంగాలీగా మారి అఖిల్ కెరీర్‌లోనే అత్యంత భారీ డిజాస్టర్ మూవీగా నిలిచి షాక్ ఇచ్చింది. రూ.85 కోట్లు పెట్టి తీస్తే దీనికి కేవలం రూ.13 కోట్లు మాత్రమే వచ్చాయంటే 'ఏజెంట్' ఏ స్థాయి డిజాస్టరో అర్థం చేసుకోవచ్చు. ఆ తరువాత 'వేదాళం' రీమేక్ ఆధారంగా చిరంజీవితో చేసిన 'భోళా శంకర్' పరిస్థితి మరీ దారుణం. మెహర్ రమేష్ డైరెక్ట్ చేసిన ఈ సినిమా ఎప్పుడు వచ్చిందో ఎప్పుడు వెళ్లిందో అన్నట్టుగా వెళ్లింది. బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్ అనిపించుకుని షాక్ ఇచ్చింది. కోట్లు కుమ్మరించి చేస్తే ఈ సినిమాకు వచ్చింది అందులో సగం. అంతగా ఈ మూవీ మేకర్స్‌కు షాక్ ఇచ్చింది. కోలుకోలేని దెబ్బకొట్టింది. బ్యాక్ టు బ్యాక్ ఏజెంట్, భోళా శంకర్ వంటి ఎదురు దెబ్బలు తగలడంతో ఈ సంస్థ మళ్లీ కోలుకోవడం కష్టమనే కామెంట్‌లు వినిపించాయి. ఇదే సమయంలో ఏకే ఎంటర్ టైన్‌మెంట్స్ రెట్టించిన ఉత్సాహంతో శర్వానంద్‌తో చేసిన ఫ్యామిలీ రొమాంటిక్ డ్రామా 'నారీ నారీ నడుమ మురారీ'. ఈ సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకుని భారీ విజయం దిశగా పయనిస్తోంది. దాదాపు ఐదేళ్ల విరామం తరువాత ఏకే సంస్థకు లభించిన విజయమిది. ఈ మూవీ అందించిన సక్సెస్‌తో ఈ సంస్థ మళ్లీ సక్సెస్ ట్రాక్‌లోకి వచ్చేసింది. అయితే ఇదే పంథాని కొనసాగిస్తూ మరిన్ని విజయాల్ని తన ఖాతాలో వేసుకుంటుందా? పక్క వారి సలహాలు పాటిస్తూ మళ్లీ ట్రాక్ తప్పి ఫ్లాపులని ఎదుర్కొంటుందా? అని టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మరి ఏకే వారు శర్వాతో మొదలైన సక్సెస్‌ని కాపాడుకుంటారా? లేదా అన్నది వేచి చూడాల్సిందే.

# సంక్రాంతి సంబరాలు: చిరంజీవి-రజనీ కూడబలుక్కున్నారు



ఈసారి మెగా సంక్రాంతిని బెంగళూరు ఫామ్ హౌస్ లో కాకుండా, మెగాస్టార్ చిరంజీవి నివాసం ఉంటున్న జూబ్లీహిల్స్ ఇంట్లో గ్రాండ్ గా ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే. రామ్ చరణ్, సుస్మిత, నిహారిక, సాయిధరమ్, వైష్ణవ్ తేజ్, వరుణ్ తేజ్ తదితర కజిన్స్ అంతా రుచికరమైన దోసెలతో సెలబ్రేషన్స్ స్టార్ట్ చేసిన వీడియో కూడా వైరల్ అయింది. మన శంకరవరప్రసాద్ గారు గ్రాండ్ సక్సెస్ నేపథ్యంలో చిరు రెట్టించిన ఉత్సాహంతో ప్రమోషన్స్ లో పాల్గొంటూనే ఈ సంక్రాంతిని సెలబ్రేట్ చేసుకుంటున్నారు. మరోవైపు చిరంజీవి స్నేహితుడు, సూపర్‌స్టార్ రజనీకాంత్ సంక్రాంతి -2026 వేడుకలను తన కుటుంబ సభ్యులతో కలిసి ఎంతో ఘనంగా, సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రజనీకాంత్ కుటుంబం కూడా బెంగళూరు సమీపంలోని ఫామ్ హౌస్ లో ఇలాంటి వేడుకలను జరుపుకోవడం నిత్యకృత్యం. కానీ ఈసారి అందుకు భిన్నంగా, చెన్నైలోని తన నివాసంలో రజనీకాంత్ తన ఇద్దరు కుమార్తెలు ఐశ్వర్య, సౌందర్య సహా ఇతర కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకున్నారు. అయితే ఇంట్లో పాలు పొంగే సమయంలో కుటుంబమంతా కలిసి ఆనందంతో ప్లేట్లపై స్పూన్లతో శబ్దం చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఎంతో నిరాడంబరంగా తెల్లటి సిల్క్ షర్ట్, పంచె (వేష్టి) ధరించి కనిపించారు. పండుగ సందర్భంగా పోయెస్ గార్డెన్‌లోని తన ఇంటి వద్దకు భారీగా తరలివచ్చిన అభిమానుల కోసం రజనీకాంత్ బయటకు వచ్చి అభివాదం చేశారు. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. రైతులే ఈ దేశానికి వెన్నెముక.. వారు సంతోషంగా ఉంటేనే దేశం బాగుంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. తలైవా 173 ప్రకటనతో ఉత్సాహం: ఈ సంక్రాంతి పండుగ వేళ అభిమాను లకు రజనీకాంత్ ఒక తీపి కబురు అందించారు. తన స్నేహితుడు కమల్ హాసన్ నిర్మాణంలో, సిబి చక్రవర్తి దర్శకత్వంలో తెరకెక్కనున్న తన తదుపరి చిత్రం తలైవార్ 173 షూటింగ్ ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రారంభం కానుందని అధికారికంగా ప్రకటించారు. మరోసారి రజనీ పూర్తి స్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్ లో నటిస్తున్నాని వెల్లడించారు. మరోవైపు సూపర్ స్టార్ నటించిన 'జైలర్ 2' చిత్రం 12 జూన్ 2026న విడుదల కానుంది. ఈసారి స్నేహితులు చిరంజీవి, రజనీ ఇద్దరూ తమ కుటుంబాలతో ఇంటి వద్దనే సంక్రాంతి సంబరాలు జరుపుకోవ డం చూసిన అభిమానులు, ఇద్దరూ కూడబలుక్కున్నారు! అంటూ సరదాగా వ్యాఖ్యానిస్తున్నారు. పండగల్లోనే కాదు, కలిసి ఓ మల్టీస్టారర్ లో కూడా ఆ ఇద్దరూ కూడబలుక్కుంటే బావుంటుందని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.



# టాలీవుడ్ హీరోతో బాలీవుడ్ యాక్టర్ చేయబోయే మూడో సినిమా అదేనా?

సినీ ఇండస్ట్రీలో కొన్ని కాంబినేషన్లకు విపరీతమైన క్రేజ్ ఉంటుంది. గతంలో వర్క్ చేసిన వాళ్లు కలిసి మరోసారి వర్క్ చేస్తున్నా లేదా ఏదైనా ఊహించని కాంబినేషన్ సెట్ అయినా ఆ సినిమాకు మొదటి నుంచే భారీ క్రేజ్ ఉంటుంది. అలాంటి క్రేజ్ తో వచ్చిన సినిమాలకు ఓపెనింగ్స్ కూడా చాలా భారీగానే ఉంటాయి. అలాంటి కాంబినేషన్లలో ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్ కూడా ఒకటి. కెజిఎఫ్ వచ్చినప్పటి నుంచి వీరిద్దరి కాంబినేషన్లో సినిమా వస్తే బావుండని ఎన్టీఆర్ ఫ్యాన్స్ అనుకుంటూనే ఉన్నారు. ఫ్యాన్స్ చాలా బలంగా కోరుకున్నట్టున్నారు అందుకే ఈ కాంబినేషన్ కుదిరి సినిమా సెట్స్ పైకి వెళ్లింది. ఇప్పటికే పలు షెడ్యూళ్ల షూటింగ్ పూర్తి చేసుకుంటున్న ఈ సినిమాపై మంచి అంచనాలున్నాయి. నీల్, ఎన్టీఆర్ కు మాస్ లో మంచి ఫాలోయింగ్ ఉండటం వల్ల ఈ మూవీకి బాగా హైప్ వచ్చింది. డ్రాగన్ లో అనీల్ కపూర్ ఎన్టీఆర్‌నీల్ అనే వర్కింగ్ టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్ ను మేకర్స్ పరిశీలిస్తున్నారు. అయితే తాజాగా ఈ సినిమా గురించి బాలీవుడ్ యాక్టర్ అనీల్ కపూర్ ఓ అప్డేట్ ను ఇచ్చారు. ఈ సినిమాలో తాను నటిస్తున్నట్టు స్వయంగా ఆయనే ఇన్‌స్టా పోస్ట్ ద్వారా తెలిపారు. డ్రాగన్ లో అనీల్ కపూర్ నటిస్తున్నట్టు గతంలోనే వార్తలొచ్చినప్పటికీ ఇప్పుడాయనే కన్ఫర్మ్ చేయడంతో అందరికీ క్లారిటీ ఇచ్చినట్టైంది. వార్2లో ఎన్టీఆర్ తో కలిసి నటించిన అనీల్ కపూర్ ఇప్పటికే ఎన్టీఆర్- అనీల్ కపూర్ కలిసి వార్2 అనే సినిమాలో స్క్రీన్ షేర్ చేసుకున్నారు. వార్2 సినిమా ఫ్లాప్ గా నిలిచినప్పటికీ ఆ మూవీ ద్వారా ఎన్టీఆర్ కు బాలీవుడ్ లో ఫాలోయింగ్ అయితే పెరిగింది. వార్2 తర్వాత ఎన్టీఆర్ తో అనీల్ కపూర్ చేస్తున్న రెండో సినిమా డ్రాగన్. యానిమల్ తర్వాత అనీల్ కపూర్ సౌత్ డైరెక్టర్ తో కలిసి చేస్తున్న సినిమా కూడా ఇదే. మరో సినిమా కూడా! డ్రాగన్ కాకుండా ఎన్టీఆర్ తో కలిసి మరో సినిమా కూడా చేయబోతున్నట్టు కపూర్ ఆ పోస్ట్ లో స్పష్టం చేశారు. అయితే ఆ మూడో సినిమా ఏంటనేది ఇప్పుడు ప్రశ్నగా మారింది. కాగా అనీల్ పోస్ట్ ను చూసి కొందరు ఆ మూడో సినిమా యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్ లో ఎన్టీఆర్ చేయబోయే స్టాండలోన్ ఫిల్మ్ అని అంటున్నారు. కానీ ఇంకా ఆ సినిమా గురించి ఎలాంటి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాకపోవడంతో అనీల్ చెప్పింది అదేనని కన్ఫర్మ్ చేయలేం. ఈ విషయంలో మరింత క్లారిటీ రావాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వెయిట్ చేయాల్సిందే.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**